ప్రజాశక్తి

శనివారం 28 అక్టోబర్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



రామతీర్థం రిజర్వాయర్‌ను పరిశీలిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

సాగర్ నీటిని
వెంటనే విడుదల చేయాలి

రామతీర్థం రిజర్వాయర్‌ను పరిశీలించిన ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-చీమకుర్తి

జిల్లావ్యాప్తంగా వ్యవసాయానికి, తాగునీటికి సాగర్ నీరు వెంటనే విడుదల చేయాలని ఏపి రైతుసంఘం, కౌలురైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శులు పమిడి వెంకటరావు, వి.బాలకోటయ్య, కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయా సంఘాల నాయకులు రామతీర్థం రిజర్వాయర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షపాతం తక్కువుగా నమోదైనందున వ్యవసాయానికి, తాగునీటికి కటకటగా ▶ 3లో



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి

ఎస్‌పి వకుల్‌జిందాల్

ముసాయిదా
ఓటర్ల జాబితా విడుదల

- ప్రకాశం జిల్లాలో
  17.80 లక్షల మంది ఓటర్లు
- బాపట్ల జిల్లాలో
  12.63 లక్షల మంది..



ఒంగోలులో ఓటర్ల జాబితాను విడుదల చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్, బాపట్ల జిల్లా

ప్రకాశం, బాపట్ల జిల్లాల ముసాయిదా ఓటర్ల జాబితాను ఆయా కలెక్టర్లు శుక్రవారం విడుదల చేశారు. ప్రకాశం జిల్లాలో మొత్తం ఓటర్లు 17,80,145 మంది నమోదు కాగా.. బాపట్ల జిల్లాలో 12,63,132 మంది ఓటర్లుగా నమోదయ్యారు.

ప్రకాశం జిల్లా ముసాయిదా ఓటర్ల జాబితాను కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శుక్రవారం విడుదల చేశారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల పరిధిలో మొత్తం 2183 పోలింగ్ కేంద్రాలు ఉన్నా యి. మొత్తం ఓటర్లు 17,80,145 మంది కాగా పురుషులు 8,87,344 మంది ఉండగా మహిళలు 8,92,683 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు 5,349 మంది ఎక్కువ ఉన్నారు. థర్డ్ జెండర్ మొత్తం ఓటర్లు 108 మంది ఉండటం గమనార్హం. ఒంగోలు నియోజకవర్గంలో అత్యధికంగా 2,36,040 మంది ఓటర్లు ఉండగా, అత్యల్పంగా యర్రగొండపాలెంలో 2,01,163 మంది ఓటర్లు ఉన్నారు.

బాపట్ల జిల్లాలో ముసాయిదా ఓటర్ల జాబితాను కలెక్టర్ రంజిత్‌బాషా విడుదల చేశారు. జిల్లాలో 2023 జనవరి ఒకటి నాటికి 12,47,611 మంది ఓటర్లు ఉండగా.. అక్టోబర్ 27 నాటికి 12,63,132 మంది ఓటర్లు ఉన్నారు. 15,521 మంది ఓటర్లు ▶ 3లో

నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలు

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	థర్డ్ జెండర్	మొత్తం ఓటర్లు
ప్రకాశం జిల్లా				
యర్రగొండపాలెం	1,02,134	99,036	3	2,01,173
దర్శి	1,10,460	1,08380	11	2,18,841
సంతనూతలపాడు	1,04,071	1,07,643	6	2,11,720
ఒంగోలు	1,14,472	1,22,530	38	2,37,040
కొండపి	1,15,581	1,18,234	4	2,33,819
మార్కాపురం	1,05,969	1,04,265	8	2,10,242
గిద్దలూరు	1,16,754	1,17,741	20	2,34,515
కనిగిరి	1,17,913	1,14,864	18	2,32,795
బాపట్ల జిల్లా..				
వేమూరు	94,146	99,701	7	1,93,854
రేపల్లె	1,10,740	1,14,940	25	2,25,705
బాపట్ల	89,638	94,414	5	1,84,057
పర్చూరు	1,10,706	1,16,372	8	2,27,086
అద్దంకి	1,16,342	1,20,448	12	2,36,802
చీరాల	95,523	1,00,087	18	1,95,628

మళ్లీ వర్షాభావం..

- అక్టోబర్‌లో బాగా లోటు
- రబీ సాగుపైనా
  ఆశలు గల్లంతే.?



ముండ్లమూరులో సాగునీరు లేక ఎండిపోయిన పంటను పరిశీలిస్తున్న రైతు నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లాను వర్షాభావం వెంటాడుతోంది. ఖరీఫ్ పంటలకు వర్షాల్లేక బాగా నష్టం జరిగింది. సాగు కూడా 75 శాతం మించి లేదు. ఆలస్యంగా వేసిన పంటలే ఎక్కువగా ఉన్నాయి. దిగుబడి తగ్గే అవకాశాలున్నాయి. ఇప్పుడు రబీలోనూ వర్షాభావం వెంటాడుతోంది. అక్టోబరులో బాగా లోటు కనిపిస్తోంది. 205.1 మి.మీ.లు కురవాల్సి ఉండగా ఇప్పటివరకూ 12.1 మి.మీ.లు కురిసింది. ఎంత లోటుగా ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. జిల్లా అంతటా ఇదే పరిస్థితి. నెల రోజులుగా వర్షాలు లేవు. తుపానులు వస్తే తప్ప కురవడం లేదు. ఇప్పుడు పంటలకే నీరు లేదు. కొమ్మమూరు కాలువ పరిధిలో ఆరుతడి పంటలకు నీరు లేదు. నాట్లు వేశారు. ఎండిపోతున్నాయి. రైతులు గగ్గోలు పెడుతున్నారు. సాగర్ ఆయకట్టులో అసలు పంటల సాగే లేకుండా పోయింది. అంతా రబీలో సాగవుతుంది. ఈ ఏడాది నీళ్ల లేనందున మాగాణి సాగు లేదు. ఖరీఫ్‌కు ఇదే సమస్య ఎదురైంది. జూన్‌లో వర్షం తగ్గింది. జూలైలోనూ స్వల్పంగా తగ్గుదల ఉంది. ఆగస్టులో మరింత సమస్య ఎదురైంది. 70 మి.మీ.లు తగ్గుదల ఉంది. గత నెలలోనే కొంత వర్షం కురిసింది. ఆ నాలుగు నెలల్లో 366 మి.మీ.లు కురవాల్సి ఉండగా 300.7 మి.మీ.లు కురిసింది. 32 మండలాల్లో లోటుగా ఉంది. కేవలం ఆరు మండలాల్లోనే సాధారణ వర్షపాతం ఉంది. దీంతో పంటలకు సకాలంలో నీరు లభ్యత కాలేదు. సాగు కూడా నూరు శాతం జరగలేదు. ఇక రబీపైనా ప్రభావం చూపేలా ఉంది. ప్రస్తుతం సాగర్ కాలువకూ నీరు లేదు. పొగనాట్లకు నీటి సమస్య ఎదురుకానుంది. నాట్లు వేశాక కూడా ఆరుతడికి నీళ్ల కావాలి. అప్పుడు ఏమిటనేదీ ఆందోళనగా మారింది. ఈ ఏడాది ▶ 3లో



ఆర్డీవోతో మాట్లాడుతున్న ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు

ఆర్‌డిఒను కలిసిన నాయకులు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన పాలపర్తి జాన్ ఇర్విన్‌ను శుక్రవారం ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కనిగిరి డివిజన్లో నెలకొన్న సమస్యలను వివరించారు. కనిగిరి డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధంగా దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పిసికేశవరావు, జెవివి నాయకులు జి శ్రీనివాసులు, ఐద్వా నాయకులు షేక్ బషీర, ప్రసన్న, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు నరేంద్ర, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజ శ్రీ రేపల్లె సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో..

IA No : 119/2021
in
IA :100/2001
in
OS No: 58/2017

మధ్య:
1.పఠాన్ మస్తాన్ (Died)(వాధి)
2. పఠాన్ జై రాబి
3. పఠాన్ అమీర్ ఖాన్
4. షేక్ నాగూర్ బీ
5. కోనికి జ్యోతి .... పిటీషనర్స్

మరియు

1.షేక్ సుభానీ (Died) (ప్రతివాది)
2.షేక్ నానాసాహెబ్
3 షేక్ మాలిన్
4.షేక్ భర ఖాతూమ్
5.షేక్ అస్మ తూన్
6.షేక్ షర్తాజ్
7.సైయ్యద్ ముంతాజ్ ....రెస్పాండెంట్లు,

To
R3: షేక్ మాలీన్ D/o లేటు షేక్ సుభాని, W/o బాజీ R/o డోర్ నెం 3.63, అలపర్రు అగ్రహారం (V) సజ్జవారిపాలెం (Po) నగరం మండలం రేపల్లె J-C-J-C,

పై నెంబర్లో పఠాన్ మస్తాన్ గారు షేక్ సుభాని గారిపై పొందిన తనఖా బాకి ప్రిలిమినరీ డిక్రీని బట్టి ఫైనల్ డిగ్రీ పాస్ చేయమని కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటిషనులో మీ తండ్రిగారైన R1 షేక్ సుభాని గారు మరణించి ఉన్నందున వారికి వారసులుగా మీ వగైరాలపై, పై నెంబర్ నా పిటిషన్ దాఖలు చేయగా మీకు నోటీసు నిమిత్తం ది:17-11-2023వ తేదీకి శ్రీ కోర్టు వారు వాయిదా వేసి ఉన్నారు. సదరు వాయిదా తేదీన మీరు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసి ఉన్నది. లేనియెడల సదరు పిటిషనును పై కోర్టు వారు మీ పరోక్షమున వాయిదా రోజున తీర్మానించెదరు.

వాయిదా : 17-11-2023
రేపల్లె
తేదీ:28-10-2023

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం //

శ్రీ P.N.B శర్మ
పిటిషనర్లు తరపు న్యాయవాది
రేపల్లె.

కోర్టు నోటీసు

మహారాజశ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.432/2016

చెరుకూరి వెంకటనాగరత్నం @ నాగరత్నం.... వాది
వర్సెస్
గొల్లపూడి కోటేశ్వరరావు (లేట్) మరియు ఇతరులు ...ప్రతివాదులు

To
4వ ప్రతివాది
కాటూరి శ్రీదేవి, భర్త శ్రీనివాసరావు
అడ్రస్: చీమకుర్తి గ్రామం & మండలం,
ప్రకాశం జిల్లా.
5వ ప్రతివాది
ముమ్మన సుమలత, భర్త శేషాద్రి నాయుడు
అడ్రస్ : చీమకుర్తి గ్రామం & మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో మీరు 4 మరియు 5వ ప్రతివాదులు అయియున్నారు. మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీకు చేరనందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం ప్రజాశక్తి డైలీ పేపరు ప్రకాశం జిల్లా ఎడిషన్లో పబ్లికేషన్ ద్వారా మీకు తెలియపరచుటకు ఆర్డరు వేసినారు. మీరు ఈ ప్రకటనను చూసిన పిదప తేది: 22-11-2023 ఉదయం 10:30 గం॥లకు మీరు గానీ, మీ తరపున లాయరు గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీకు పై తెలిపిన దావాలో అభ్యంతరాలు ఉన్న యెడల తెలుపుకోవలెను. అట్లు మీరు హాజరు కాని యెడల మీకు ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి పై తెలిపిన దావాను కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు,
తేది: 26-10-2023 ఇట్లు

పంగులూరి గోవిందయ్య,
వాది తరఫున న్యాయవాది,
ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 211/2020

గొంటు వెంకట కృష్ణారెడ్డి ..వాది
వర్సస్
బోగిశెట్టి వెంకటేశ్వర్లు ..ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
బోగిశెట్టి వెంకటేశ్వర్లు తండ్రి చిన్నయ్య,
సాయిబాబా గుడి వెనుక, కూరగాయల మార్కెట్ దగ్గర,గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 30-10-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 27-10-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనారెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 363/2021
IN
O.S.No : 201/2021

నరాల శ్రీకాంత్ రెడ్డి .. పిటిషనర్/వాది
యెదరి
నరాల రవిశంకర్ రెడ్డి .. రెస్పాండెంట్ / ప్రతివాది

To,
రెస్పాండెంట్ చిరునామా
నరాల రవిశంకర్ రెడ్డి తండ్రి లేట్ కాశిరెడ్డి,
C/o ఆవుల శివారెడ్డి, మణికంఠ హెూమ్స్,
హౌసింగ్ బోర్డు కాలనీ, జోహారపురం,
కర్నూలు జిల్లా.

పై నెంబర్ పిటిషన్ లో మీపై పిటిషన్ పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 30-10-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 30-10-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 30-10-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 203/2020

నాగిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ..వాది
యెదరి
మేకల భూదేవి ఇతరులు ..ప్రతివాదులు

To,
4వ ప్రతివాది చిరునామా
పసుపులేటి మస్తానమ్మ భర్త శివ,
పిడతల రాంభూపాల్ రెడ్డి సొసైటీ కాలనీ,
రాచెర్ల రోడ్, గిద్దలూరు పట్టణం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 30-10-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 30-10-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 30-10-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.400/2019

షేక్.బాష @ నాగూర్ ఖాదర్‌బాష .....వాది
వర్సెస్
1. షేక్.చాంద్‌బాష
2. షేక్.సమీర్ బాష .... ప్రతివాదులు

ప్రతివాదుల చిరునామా:
1. షేక్.చాంద్‌బాష తండ్రి లేట్ ఇబ్రహీం,
వయస్సు:58సం॥లు, ముస్లిం,రిటైర్డ్ ఉద్యోగి,
2. షేక్.సమీర్ బాష తండ్రి చాంద్‌బాష,
వయస్సు:29సం॥లు, ముస్లిం, వ్యాపారం.
పై ఇరువురు ప్రతివాదులు 3వ వార్డు, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం రాగోరి ప్రతివాదులు అయిన మీపైన దావా దాఖలు చేసియున్నారు. శ్రీ కోర్టు వారు మీరు హాజరగుటకు వాయిదా తేది:31.10.2023 ఆరోజు ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మాణం చేయుదరని తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతిన //

ఇట్లు
గిద్దలూరు **భూపని వెంకటేశ్వరరావు**
తేది:27.10.2023 ఎం.ఎ.బి.ఎల్
వాది తరపు అడ్వకేటు, గిద్దలూరు.
సెల్ నెం.**9866008671**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 201/2022

నరాల శ్రీకాంత్ రెడ్డి ..వాది
యెదరి
నరాల రవిశంకర్‌రెడ్డి .. ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
నరాల రవిశంకర్ రెడ్డి తండ్రి లేట్ కాశిరెడ్డి,
C/o ఆవుల శివారెడ్డి, మణికంఠ హెూమ్స్,
హౌసింగ్ బోర్డు కాలనీ, జోహారపురం,
కర్నూలు జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 30-10-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 30-10-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 30-10-2023 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

నోటీసు

అండర్ ఆర్డర్ 5రూలు 20 ఆఫ్ సివిల్ ప్రోసీజరల్ కోడ్

ఓ.ఎస్.నెం.05/2023

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, కనిగిరి
తరపున వారి బ్రాంచ్ మేనేజర్ ...... వాది
మరియు
శ్రీమతి.ఎగిలిశెట్టి శైలజ .....ప్రతివాదులు

టు
శ్రీమతి. ఎగిలిశెట్టి శైలజ, భర్త రామకోటయ్య
ఇంటి నెంబర్:3-17, బడుగులేరు గ్రామం,
కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా గారికి

పై నెంబరున దావాలో శ్రీ కోర్టు వారు మీకు దావా సమన్లు పత్రికా ముఖంగా ఆదేశించి ఉన్నారు. కావున మీరు తే.04-12-2023 దిన ఉదయం గం.10.30 కు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ ప్లీడరు ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్ష ముననే దావాను తీర్మానించబడునని ఇందుమూల ముగా తెలియజేయడ మైనది.

వాయిదా తేదీ : 04.12.2023

(బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్)

యం.వి.విజయ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా,
సెల్:9490729398.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 513/2021

సోమిరెడ్డి రామచంద్రారెడ్డి ..వాది
వర్సస్
కోటా నాగేశ్వరరావు ..ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
కోటా నాగేశ్వరరావు తండ్రి వెంకట సుబ్బయ్య,
లాయర్ వెంకట సుబ్బయ్య ఇంటి ప్రక్కన,
కుమ్మరాంకట్ట, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం,ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 30-10-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ 27-10-2023 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

డాక్యుమెంట్లు పోయినవి

నాగులుప్పలపాడు మండలం ఒమ్మెవరం గ్రామానికి చెందిన కొమ్మాలపాటి శ్రీనివాసరావు తండ్రి సుబ్బారావుకు చెందిన 2395/1998 నెంబరు గల నాగులుప్పలపాడు గ్రామ రెవిన్యూ పొలం సంబంధించి డాక్యుమెంట్లు ఒమ్మెవరం గ్రామం నుండి నాగులుప్పలపాడు వెళ్ళు చుండగా మార్గమధ్యంలో పోయినవి. దొరికిన వారు ఈక్రింది అడ్రసుకు తెలపగలరు.

ఇట్లు.
కొమ్మాలపాటి శ్రీనివాసరరావు
తండ్రి సుబ్బారావు
ఒమ్మెవరం
నాగులుప్పలపాడు మండలం
ప్రకాశం జిల్లా
ఫోన్ నెంబరు : 9948068825

డాక్యుమెంట్ పోయినది

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఒమ్మెవరం గ్రామానికి చెందిన పెంట్యాల లక్ష్మికుమారి భర్త శ్రీనివాసరావు కు చెందిన నాగులుప్పలపాడు మండలం, కండ్లగుంట గ్రామ రెవిన్యూ పొలం కు సంబంధించిన 592/2005 నెంబరు గల డాక్యుమెంట్ ఒమ్మెవరం గ్రామంనుండి నాగులుప్పలపాడు వెళ్ళుచుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికిన వారు ఈక్రింది అడ్రసుకు తెలయజేయవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు.
పెంట్యాల లక్ష్మికుమారి
భర్త శ్రీనివాసరావు
ఒమ్మెవరం
నాగులుప్పలపాడు మండలం
ప్రకాశం జిల్లా
ఫోన్ నెంబరు : 8978533935

ఒంగోలు అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

హెచ్.ఎం.ఓ.పి నెం.169/2022

భీమవరపు అపర్ణ .....పిటిషనర్
వర్సెస్
చందలూరి శ్రీనివాసరావు .... రెస్పాండెంట్

To
చందలూరి శ్రీనివాసరావు, తండ్రి వెంకటేశ్వర్లు
నివాసం .జరుగుమల్లి గ్రామం, జరుగుమల్లి మండలం, ప్రకాశం జిల్లా

పై నెంబరు HMOPలో మీకు నోటీసులు జారీ కానందున కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ఉత్తర్వు జారీ చేసినారు కనుక మీరు తేది 14-12-2023 న ఉదయం 10:30 కి పై కోర్టులో హాజరు కాగలరు లేనియెడల మీ పరోక్షంలో తీర్మానించబడునని తెలుసుకోవలసినది

ఇట్లు
సి.హెచ్.నాగేంద్రం
ఎస్. విజయ కుమారి
పి.పద్మావతి
పిటిషనర్ తరపు న్యాయవాదులు
ఒంగోలు ప్రకాశం జిల్లా

నోటీసు

అండర్ ఆర్డర్ 5రూలు 20 ఆఫ్ సివిల్ ప్రోసీజరల్ కోడ్

ఓ.ఎస్.నెం.503/2022

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, వేములపాడు
తరపున వారి బ్రాంచ్ మేనేజర్ ...... వాది
మరియు
శ్రీమతి. మన్నేపల్లి సావిత్రి మరియు ఒకరు
..... ప్రతివాదులు

టు
శ్రీమతి.మన్నేపల్లి సావిత్రి,
భర్త సుధాకర్, ఇంటి నెంబర్:5-25,
వేములపాడు గ్రామం,హనుమంతునిపాడు మండలం
ప్రకాశం జిల్లా గారికి

పై నెంబరున దావాలో శ్రీ కోర్టు వారు మీకు దావా సమన్లు పత్రికాముఖంగా ఆదేశించి ఉన్నారు.కావునమీరుతే.21-11-2023దిన ఉదయం గం.10.30 కు మీరు పైకోర్టు వారి ఎదుట స్వయంగా గాని మీ ప్లీడరు ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనిచో మీ పరోక్షము ననే దావాను తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడ మైనది.

వాయిదా తేదీ : 21.11.2023

(బై ఆర్డర్ ఆఫ్ ది కోర్ట్)

యం.వి.విజయ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
కనిగిరి, ప్రకాశం జిల్లా,
సెల్:9490729398.

గృహ ప్రవేశానికి హాజరైన బూచేపల్లి

ప్రజాశక్తి-దర్శి

దర్శి నగర పంచాయతీ పరిధిలోని కొత్తరెడ్డిపాలెంలో గల ఆవుల ఆదిరెడ్డి గృహ ప్రవేశానికి దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి హాజరయ్యారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇత్తడి దేవదానం, రమణారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య రహిత సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి-టంగుటూరు

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ కాలుష్య రహిత సమాజం నిర్మాణమే లక్ష్యంగా ఉండాలని పొగాకు రైతు నాయకులు పోతుల నరసింహారావు అన్నారు. శుక్రవారం స్థానిక కొండపి రోడ్డులో స్వచ్ఛత అభియాన్ కార్య క్రమంలో భాగంగా పొగాకు బోర్డు ఆధ్వర్యంలో రోడ్డు వెంట మొక్కలు నాటారు. పోతుల నరసింహారావు మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు మనం ఏదైనా మంచి చేయగలమంటే కేవలం అది కాలుష్య రహిత సమాజమే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు, సీనియర్ గ్రేడింగ్ అధికారి జి సిద్ధరాజు, బోర్డు సిబ్బంది కెవిఎస్ ప్రసాద్, డివిఎంసి సభ్యులు కసుకుర్తి శ్రీధర్ పాల్గొన్నారు.

బస్సు యాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-పొదిలి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సామాజిక సాధికార బస్సు యాత్రను, వై ఏపీ జగన్ నీడ్స్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక వివేకానంద డిగ్రీ కళాశాలలో కొనకనమిట్ల మండల వైసిపి నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాల విజయవంతానికి ఆయన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసులురెడ్డి, ఎంపిపి మురళీకృష్ణ, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల కన్వీనర్ మోర శంకర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు వెంకటరెడ్డి, ఆయా గ్రామాల



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

సర్పంచ్‌లు ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు పాల్గొన్నారు.

సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-దర్శి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తప్పకుండా సమాచారం బోర్డులో జాబ్ కార్డులు, ఫైల్స్, రిజిస్టర్లు, సంబంధించివన్నీ ఏర్పాటు చేయాలని ఒంగోలు ఏపీడీ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం తాళ్లూరు



బోర్డులు తనిఖీ చేస్తున్న ఏపీడీ వెంకటస్వామి

మండలంలోని ఉపాధి హామీ పనులు పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లతో ఏపీవో మురళి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యుగకీర్తి, ప్రసాద్, ఏపీవో ప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్షలో 53 రకాల వైద్యసేవలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండల కేంద్రంలోని సచివాలయం 2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం కొత్తపట్నం గ్రామ సర్పంచ్ మాకాని శ్రావణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కన్వీనర్, మండల తహసిల్దార్ బివి రమణారావు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం చాలా మంచి కార్యక్రమం అని ప్రజలు అందరూ తమ యొక్క ఆరోగ్యాన్ని పరీక్షించుకునే దానికి మంచి అవకాశం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 53 రకాల వైద్య సేవలను అందిస్తున్నారని, వారికి తగిన మందులను ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి బాల చెన్నయ్య, గ్రామ సర్పంచ్ శ్రావణి ,డాక్టర్ హేమంత్, వైష్ణవి ఎంపిటిసి తిరుపతమ్మ, ఉప సర్పంచ్ పురిని గోపి, పంచాయతీ కార్యదర్శి అల్లేయ్య, అంగన్‌వాడీ సూపర్వైజర్ అనురాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎం, వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

(మొదటిపేజీ తరువాయి)

కొత్తగా నమోదయ్యారు. ఓటర్ల జాబితాలో ఉన్న 15,521 మందిలో 7,817 మంది పురుషులు, 7,708 మంది మహిళలు, నలుగురు థర్డ్ జెండర్లుగా ఉన్నారు.

ముసాయిదా జాబితాలో క్లెయిమ్‌లు, అభ్యంతరాలను ఈ నెల 27 నుంచి డిసెంబర్ 9వ తేదీ లోపు తెలియజేయవచ్చు. ముసాయిదా జాబితాలో అభ్యంతరాలపై ప్రతి పోలింగ్ కేంద్రంలో నవంబర్ 4, 5 తేదీలు, డిసెంబర్ 2, 3 తేదీలలో జరిగే ప్రత్యేక క్యాంపులలో సరిచేసుకునేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది.

సాగర్‌నీటిని వెంటనే విడుదల చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉందన్నారు. చాలా గ్రామాలలో ఈ పాటికే పొగాకు, మిర్చి, వరి, ఇతర పంటలు వేసినప్పటికీ వాటికి నీరందడం లేదన్నారు. వర్షాలు కూడా లేని కారణంగా అనేక చోట్ల పొగ మొక్కలు, మిరప మొక్కలు ఎండిపోతున్నాయన్నారు. నీరు అందని కారణంగా రైతులు రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చు చేసి ట్యాంకర్ల ద్వారా నీళ్లను పొలాలకు పెట్టుకుంటున్నారని చెప్పారు. చాలా గ్రామాలలో మంచినీటి కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పరిస్థితి గమనించి ప్రభుత్వం వెంటనే సాగర్ నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చెరువులన్నింటినీ నింపాలన్నారు. కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా నాయకులు ఎస్‌కె.మాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వెంకటేశ్వర్లు, రైతుసంఘం జిల్లా నాయకులు అబ్బూరి వెంకటేశ్వర్లు, చీమకుర్తి రైతుసంఘం మండల నాయకులు కె చిన్నపురెడ్డి, బెజవాడ శ్రీను, కొల్లూరి వెంకటేశ్వర్లు, సిఐటియు మండల నాయకులు బి సుబ్బారావు, పూసపాటి వెంకటరావు, పి ఆంజనేయులు, రామారావు పాల్గొన్నారు.

మళ్లీ వర్షాభావం..

(మొదటిపేజీ తరువాయి)

నారుమడులు కూడా ఎండుతున్నాయి. కొండపి ప్రాంతాల్లో పోసిన నారును కొనడం లేదు. వర్షాభావంతో నాట్లు వేయడానికి ఆటంకంగా మారింది. నీళ్ల డబ్బాల్లో తెచ్చి వేసినా తర్వాత ఆరుతడికి కష్టమని ముందే ఆలోచిస్తున్నారు. వర్షాలు లేకపోవడంతో పాటు నదులన్నీ ఎండిపోయాయి. వాగుల్లో ఎక్కడా నీళ్లు లేవు. ఇంజన్లతో నీటిని తరలించేందుకు కూడా నీరు చుక్క కనిపించడం లేదు. పొగాకు సాగుకు బాగా ఇబ్బందిగా మారింది. వేలం కేంద్రాల పరిధిలో భూములన్నీ ఖాళీగానే కనిపిస్తున్నాయి. డెల్టా ప్రాంతంలోనే నీటి సమస్య ఎదురైంది. సాగర్ కాలువకు తాగునీటికి కేటాయించిన 5 టిఎంసీలు కూడా అరకొరగానే చేరాయి. తాగునీటి ఎద్దడి తీవ్రమవుతోంది. బిందెలు పట్టుకుని రోడ్లెక్కుతున్నారు. మరో వైపు రామతీర్థం జలాశయం కూడా అడుగంటింది. గుండ్లకమ్మ గేట్లు లేనందున అక్కడా నీటి నిల్వ ప్రశ్నార్థకంగా మారింది. రానున్న కాలంలో నీటికష్టాలు మరింత పెరిగేలా ఉన్నాయి. ప్రత్యామ్నాయాలు ఏమినేది ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాజకీయాలు తప్ప మిగతా ఏ సమస్యలూ ఇప్పుడు పాలకులకు పట్టేలా లేవు. మంత్రి ఆదిమూలపు సురేష్ కరువు, తాగునీటి సమస్యలపై దృష్టి సారించాలి. ఇటీవల జరిగిన జడ్పీలోనూ తాగునీటిపై చర్చ సాగింది. జనం నీళ్ల కోసం రోడ్లెక్కుతున్నారు. పశువులకూ నీళ్లు దొరకడం లేదు. ప్రభుత్వ చర్యలు మాత్రం అరకొరగానే కనిపిస్తున్నాయి.

భార్యపై అనుమానంతో కత్తితో దాడి పరారీలో నిందితుడు

ప్రజాశక్తి-బాపట్ల

భార్య పై అనుమానంతో భర్త కత్తితో పొడిచిన సంఘటన పట్టణంలోని హయ్యర్‌నగర్‌లో గురువారం రాత్రి చోటుచేసుకుంది. హయ్యర్‌నగర్‌కు చెందిన బిళ్ళా సామేలు, చెంగలరాయుడుతోటకు చెందిన గ్లోరికి 16 యేళ్ళ క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు బాలికలు, ఒక బాలుడు ఉన్నారు. గ్లోరి నాలుగేళ్ళుగా బాపట్ల పురపాలక సంఘంలో వార్డు వాలంటీర్‌గా పని చేస్తోంది. భార్య గ్లోరిపై కొన్నేళ్ళుగా భర్త సామేలు అనుమానం పెంచుకొని వేధింపులకు గురి చేస్తున్నాడు. గతంలో భర్తపై భార్య పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంఘటనలు ఉన్నాయి. గత మూడు నెలలుగా భార్య భర్తలు ఇద్దరూ విడివిడిగా ఉంటున్నారు. తనతో కాపురం చేయకుండా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేసిందని కక్ష పెంచుకున్న భర్త సామేలు భార్యని ఎలాగైనా హతమార్చాలని నిర్ణయంతో ఓ నిత్యావసర వస్తువుల దుకాణం వద్దకు వెళ్లిన భార్యపై కత్తితో అతి దారుణంగా దాడి చేశాడు. దాడిలో మెడ పై భాగం, కింద భాగంలో తీవ్ర గాయాలు కావడంతో పాటు కుడి చేతి మణికట్టు భాగంలో తీవ్ర గాయమైంది. స్థానికులు ప్రైవేటు వాహనంలో పట్టణంలో ఏరియా వైద్యశాలకు తరలించారు. గాయాలపాలైన గ్లోరీ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతోంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పట్టణ సీఐ శ్రీనివాసులు నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు గాలిస్తున్నారు. డిఎస్‌పి వెంకటేశలు ఏరియా వైద్యశాలకు చేరుకొని బాధితురాలి నుంచి వివరాలు సేకరించారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సిఐ శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలో జరుగుతున్న వరుస సంఘటనల నేపథ్యంలో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

బొగ్గు లారీ బోల్తా, ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-పంగులూరు

లారీని అతివేగంగా నడుపుతూ, డ్రైవర్ కునుకు తీసిన కారణంగా, ప్రమాదవశాత్తు లారీ తిరగబడిన సంఘటన మండలంలోని ముప్పవరం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజాము 4 గంటల సమయంలో జరిగింది. ఈ ప్రమాదంలో లారీలో ఉన్న ఇద్దరు డ్రైవర్లకు స్వల్ప గాయాలు అయ్యాయి. సత్తుపల్లి సింగరేణి నుంచి బొగ్గులోడుతో బెంగళూరు వెళుతున్న లారీ, శుక్రవారం తెల్లవారుజామున ముప్పవరంలోని జాతీయ రహదారి ప్లైఓవర్ వద్ద లారీని నడుపుతున్న డ్రైవర్ అత్తనూరు రవి చంద్రారెడ్డి కునుకు తీశాడు. దీంతో వేగంగా వెళ్తున్న లారీ డైవర్షన్ గోడను గుద్ది తిరగబడింది. ఈ ప్రమాదంలో ఇరువురు డ్రైవర్లకు స్వల్పంగా గాయాలయ్యాయి. క్షతగాత్రులను హైవే అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రేణింగవరం ఎస్ఐ కేకే తిరుపతిరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు.



నివాళులర్పిస్తున్న వరికూటి అశోక్‌బాబు

ఒంటెద్దు దుర్గయ్యకు నివాళి

శింగరాయకొండ : శింగరాయకొండలోని వికలాంగుల సంఘం నాయకులు కాటికాపర్ల కాలనీ పెద్ద ఒంటెద్దు దుర్గయ్య మరణం చాలా బాధాకరమని కొండేపి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వరికూటి అశోక్ బాబు అన్నారు. శుక్రవారం నాడు శింగరాయకొండ కాటికాపర్ల కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. ముందుగా ఊళ్లపాలెం గ్రామంలోని ఆంధ్రప్రభ రిపోర్టర్ ఆదినారాయణ తండ్రి మరణించడంతో ఆయనకు నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట వైస్‌ఎంపీపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, మూలగుంటపాడు మాజీ సర్పంచ్ రాయి పేర్రాజు, మాజీ ఉపసర్పంచి ముల్లపూడి సత్యనారాయణ, పఠాన్ రియాజ్, ఎస్‌కె.సలీం భాష, ఎస్‌కె.పటేల్, పివి.రెడ్డి, ఎస్‌కె.కరీం తదితరులు ఉన్నారు.


ఉచిత వైద్యశిబిరంలో గుండె పరీక్షలు

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తోకలవానిపాలెం పంచాయతీ ఆవం ఇ లో విజయవాడ హెల్ప్ హాస్పటల్ గుండె వైద్యులు డాక్టర్ సాయి ఆధ్వ ర్యంలో డాక్టర్ల బృందం వైద్యపరీ క్షలు నిర్వహిం చారు. గ్రామంలో ఉచిత వైద్యశిభిరం నిర్వ హించారు. గుండెకు సంబంధించిన వ్యాధులైన ఆయాసం, గుండె నొప్పి, గుండె దడ, గుండెలోని మంట, గుండె బరువుగా ఉండడం, ఎక్కువ కాలం బిపి షుగర్ ఉన్న వారిని పరీక్షలు చేశారు. మెరుగైన వైద్యం అవసరమైన వారిని విజయవాడలోని హెల్ప్ హాస్పటల్‌కు సిఫార్సు చెశారు. కొన్ని నెలల పాటు ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గుండెలో తేడా ఉండి అవసరమైన వారికి హాస్పిటల్‌లో ఉంచి ఉచితంగా వైద్యం అందిస్తామని డాక్టర్ సాయి తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంనకు విశేషమైన స్పందన వచ్చినదని సర్పంచ్ టి కృష్ణమోహన్ తెలిపారు.



పరీక్షలు చేస్తున్న డాక్టర్ సాయి



నూతన వధూవరులతో మాజీ ఎంఎల్ఎ కృష్ణమోహన్

వివాహ వేడుకల్లో నేతల ఆశీర్వాదం

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని రామన్నపేట వాస్తవ్యులు, మాజీ ఎంపీపీ, జడ్పిటిసి బండ్ల తిరుమలాదేవి, బండ్ల వెంకటేశ్వరరావు (బాబు) కుమారుడి హరితేజ సాయి వివాహ మహొత్స వంకు వచ్చిన నేతలు నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. మాజీ ఎంఎల్ఎ ఆమంచి కృష్ణమోహన్, ప్రకాశం జడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎంఎల్ఎ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎమ్మెల్సీ పోతుల సునీత, వైసిపి రాష్ట్ర కార్యదర్వి డాక్టర్ వరికూటి అమృతపాణి, దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్రబాబు హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ మార్పు గ్రగోరీ, బలరాంరెడ్డి, కంది అంజిరెడ్డి, డేవిడ్, దార్ల శాస్త్రి, రాజేష్, సురేష్, కోటి దాసు, బజ్జి బాబు, సునీల్, భట్టిప్రోలు శంకర్, రెహమాన్, సిరాజ్, పులి శంకర్, దిలీప్, యూత్ బాబు, శ్రీహరి, వెంకటరెడ్డి, రాము, నాగూర్, చుక్క శివ, సుధీర్, విష్ణుమొలకల సుబ్బారావు, విన్నకోట రాజేంద్ర, ఊటుకూరి శ్రీనివాసరావు, పాపిశెట్టి సురేష్, మాధవ పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కరణం బలరాం

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి - చీరాల

కొత్తపేట సంపత్ నగర్ కాలనీలో రు.50లక్షలతో సిసి రోడ్డు నిర్మాణంకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి శు క్రవారం శంకుస్థాపన చేశారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి శేషుబాబు, పంచాయితీ సెక్రటరీ బి రమేష్ బాబు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జెసిఎస్ ఇంచార్జీ లేళ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ చుండూరు వాసు, కట్టా గంగయ్య, మారుబోయిన పాపారావు, చింతలపూడి తులసీరామ్, ఉప్పిరెట్ల శ్రీనివాసరావు, శర్మ, మారుబోయిన శ్రీనివాసరావు, పిండిబోయిన శీను, మారుబోయిన గోపి, ఉప్పిరెట్ల మాధవి, నెప్రూ, హుదూద్ భాషా, జంగిలి రామారావు, దంతం హనుమంతు, సీతరామయ్య, విజయ్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై సిపిఎం వినతి

ప్రజాశక్తి - రేపల్లె

జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని పట్టణంలోని కళ్యాణ మండపంలో శుక్రవారం నిర్వహిం చారు. కలెక్టర్ గ్రీవెన్స్ లో వివిధ ప్రజా సమస్యలుపై సీపీఎం నేతలు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతు పట్టణం లో పేద డ్వాక్రా మహిళల పేరుతో దొంగాలోన్లు తీసుకొన్న వారిపపై చర్యలు తీసుకోని మహిళలకు న్యాయం చేయాల ని కోరారు. పట్టణం జగనన్న కాలనిలో రిక్షాకార్మికుడి బార్య పేరుతో ఇళ్ల స్థలం వచ్చింది. లబ్దిదారుగా ఉన్న అతని బార్య చనిపోయింది. స్థలాన్ని భర్తపేరుతో మార్చి పట్టా ఇస్తామని గత 2సంవత్సరాలుగా చెబుతూ కాలం గడిపిన అధికారులు ఇప్పుడు ఇళ్ళస్థలం రద్దు చేశామని చెపుతు న్నారని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నిజంగా అర్హుడైన అతనికి ఇళ్ళ స్థలం పట్టా ఇవ్వలాని కోరారు. పేటేరు గ్రామంలో చేనేత కార్మికుడు ఇంటిలో సాధారణంగా ఉపాయేంగిచే విద్యుత్తు వస్తువులే ఉన్నప్పటికీ అతనికి అదనపు లోడు పేరుతో 2023 సెప్టెంబరు నెలలో రూ.6700 విద్యుత్ బిల్లు కట్టాలని అధికారులు నోటీసు ఇచ్చారని, అదనంగా వేసిన రూ.6,700బిల్లు రద్దు చేయాలని కోరారు. ఉప్పుడి రైతు భరోసా కేంద్రం పరిధిలో పీఎం కిసాన్ డబ్బులు గత రెండు పర్యాయాలు పడకపోవడంతో రైతు పలు దఫాలు రైతు భరోసా కేంద్రానికి, అగ్రికల్చర్ కార్యాలయంకు వెళ్లా రు. అయినప్పటికీ ఎఫ్‌టిఒ నాట్ ప్రాసెస్ అనే టెక్నికల్ కారణం ఉందని చెపుతున్నారు. దీంతో ఆగి పోయిన పీఎం కిసాన్ డబ్బులు పడేలాగా చూడాలని కలెక్టర్‌ను కోరారు.



కలెక్టర్‌కు సమస్యలు చెబుతున్న సిపిఎం నేత మణిలాల్

కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రీవెన్స్‌కు వినతుల వెల్లువ

సమస్యలు విన్న కలెక్టర్ రంజిత్‌బాషా, జాయింట్ కలెక్టర్ ఛామకూరి శ్రీధర్ మండల, పట్టణం పరిధిలోని అధికారుల కు సమస్యలు పరిష్కరించాలని పురమాయించారు. కలెక్టర్ సూచించిన విధంగా సమస్య పరిష్కరించాలని అధికారు లను సిపిఎం నేతలు కోరారు. కార్యక్రమంలో సిపిఎం నా యకులు కె ఆశీర్వాదం, ఐ లీలాకోటేశ్వ రరావు, జి దానియే లు, షబానా, సుల్తా నా, ఎస్‌కె ఆష, కె నాంచారమ్మ, ఆళ్ళ నారాయణ, పోలిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎఎంసి చైర్మన్ సాంబయ్య ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - రేపల్లె

పార్టీలో క్రియాశీలంగా పనిచేసిన సీనియర్ నాయ కులకు సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా ఉంటార ని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. రేపల్లె మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్‌గా ఎంపికై న దేవగిరి సాంబయ్య ప్రమాణ స్వీకార మహొత్సవంలో మోపిదేవి మాట్లాడారు. తొలుత అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మార్కెట్ యార్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ప్రమాణ స్వీకారం అనంతరం మోపిదేవి మాట్లాడుతూ మార్కెట్ యార్డు అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని సూచిం చారు. కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా రైతుల సమస్యలపై స్పందించాలని కోరారు. నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు అందరితో మమేకమై వైసిపి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని కోరారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశంతో డాక్టర్ వైఎస్ఆర్ అనేక ప్రాజెక్టులను ఏర్పాటు చేసి సాగునీరు అందించారని తెలిపారు. తీర ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు డాక్టర్ వైఎస్ఆర్ ఎంతో కృషి చేశారని చెప్పారు. ప్రస్తుత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎఎంసి చైర్మన్‌గా ప్రమాణం చేస్తున్న సాంబయ్య



డాక్టరేట్ పొందిన నగేష్‌కు లక్ష్మణరావు అభినందనలు

నగేష్‌బాబుకు పిహెచ్‌డి

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఇంజినీరింగ్ కాలేజీలో అధ్యాపకునిగా పనిచేస్తున్న నగేష్‌బాబు పిహెచ్డి డిగ్రీ పొందినట్లు కళాశాల కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు శు క్రవారం తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డి నగేశ్ బాబు అనంతపురం జెఎన్టియు నుంచి పిహెచ్డి డిగ్రి పొందినట్లు ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు తెలిపారు. బి వెంకట రమణరెడ్డి, అనంతపురం జెఎన్టియు ఆధ్వర్యంలో ఫీచర్ ఎక్స్ట్రాక్షన్ ఫర్ పాచ్ బేస్డ్ ఇమేజ్ క్లాసిఫికేన్ యూజింగ్ లంగ్ సిటి స్కాన్ అనే అంశంపై పరిశోధన చేసి పిహెచ్డి డిగ్రి పొందినట్లు సిఎస్ఇ హెచ్ఒడి డాక్టర్ పి హరిణి తెలిపారు. డాక్టర్ డి నగేశ్ బాబు పిహెచ్డి డిగ్రి పొందిన సందర్భంగా వివిధ విభాగాల హెచ్ఒడిలు, అధ్యాపకులు అభినందించారు.

మెగా జాబ్‌మేళాతో ఉద్యోగాలు

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎపి నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన శాఖ, సీడాప్ సంయుక్తంగా శు క్రవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు హెటెరో ల్యాబ్స్ లిమిటెడ్, గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎయిర్‌టెల్ పేమెంట్ బ్యాంక్, కియా ఇండియా, సిఈటిసి సోలార్, డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, ఆక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్, అల్ సెట్ బిజినెస్, అపోలో ఫార్మసీ, అపెక్స్ సొల్యూషన్స్ వంటి కంపెనీలలో పోస్టులకు 585మంది అభ్యర్థులు హాజరయ్యారు. కంపెనీల ప్రతినిధులు 162మంది అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీరావు తెలిపారు. ఈసందర్భంగా వైసిపి ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇది గొప్ప అవకాశమని అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్స్ అందజేశారు. తమ్మాజీరావు మాట్లాడుతూ ఎంపిక కానీ అభ్యర్థులకు స్కిల్ హబ్, స్కిల్ కాలేజ్ లలో 3నెలలు శిక్షణ ఇచ్చి ఉపాది కల్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్కెనబోయిన ఎస్తేరమ్మ, కమిషనర్ శ్రీనివాసులు, వైస్ చైర్మన్ దేసు పద్మేష్, కన్నెబోయిన అనంతలక్ష్మీ, కొల్లా భువనేశ్వరి, డిసిఎంఎస్ డైరెక్టర్ స్వర్ణ వంశీకృష్ణ, హారిక సౌగంధి, పిఎసిఎస్ చైర్మన్ సందిరెడ్డి రమేష్, పూనురు నరేంద్ర, కాకాని రాధ, దేవస్థాన చైర్మన్ నర్రావుల ఏడుకొండలు, కాకాని రాదాకృష్ణమూర్తి, గూడ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ రవికిరణ్, గోపి, నాగ వెంకట్ పాల్గొన్నారు.



ఉద్యోగ నియామక పత్రం అందజేస్తున్న కృష్ణచైతన్య



రీ సర్వేపై సమీక్ష సమావేశంలో అధికారి పవన్‌కుమార్

త్వరగా తొలివిడత రీ సర్వే

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలో తొలి విడత జరుగుతున్న రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా సర్వే అధికారి ఏ పవన్ కుమార్ కోరారు. మండలంలోని పల్లికోన గ్రామంలో జరిగే రిసర్వే పనులను ఆయన స్వయంగా శు క్రవారం పరిశీలించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. గొరిగిపూడి, కోనేటిపురం, కోలేరు, పల్లెకోన, భట్టిప్రోలు గ్రామాలు తొలివిడతలో ఎంపిక చేసినట్లు తెలిపారు. వీటిలో గురిగిపూడి రెవెన్యూ పరిధిలో రీ సర్వే పూర్తి చేసినట్లు తహశీల్దారు దూలపూడి వెంకటేశ్వరరావు తెలిపారు. మరో రెండు రోజుల్లో కోనేటిపురం రెవిన్యూ గ్రామాన్ని కూడా పూర్తిచేసి నివేదికలు అందజేస్తామని అన్నారు. బట్టిప్రోలు, పల్లెకోన గ్రామాలలో భూ సర్వే పనులు జరుగుతున్నాయని తెలిపారు. స్థానిక సర్వే సిబ్బందితోపాటు బయట నుంచి కూడా సిబ్బందిని పిలిపించి వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. సర్వే పూర్తికాగానే సంబంధిత రైతుల నుండి పత్రాలను సేకరించి ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాలని సూచించారు. తొలివిడత పూర్తి చేస్తే 2వ విడత మిగిలిన గ్రామాల్లో కూడా రీ సర్వే చేపట్టేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. కార్యక్రమంలో డిఐఓఎస్ ఎ లోకనాథ్, బాపట్ల టిఎఫ్డిఐఓ ఎస్టి శ్రీనివాసులు, సర్వేయర్ ఎం శ్రీనివాసరావు, ఆర్ఐ శివరామకృష్ణ పాల్గొన్నారు.

బాలిక ఘటనపై నివేదిక ఇవ్వండి

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని మల్లికార్జున బృందావనం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి బాలికపై జరిగిన సంఘటనపై తక్షణమే నివేదిక ఇవ్వాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి జిల్లా విద్యాశాఖను ఆదేశిం చారు. ప్రాథమిక పాఠశాలలో జరిగిన సంఘటనను తీవ్రంగా పరిగణిస్తు న్నామని అన్నారు. సంఘటనపై పూర్తిగా విచారించి మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. నివేదిక ఆధారంగా విచారణ జరిపి ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థు లకు మంచి భవిష్యత్ ఇవ్వాల్సిన గురువు స్థానంలో ఉంటూ నీచమైన బుద్దులు ప్రదర్శిస్తూ సభ్య సమాజానికి మచ్చ తెస్తున్న ఉపాధ్యాయున్ని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.



కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి

అన్నదాతల కష్టాలు పట్టవా?

పొలాలను పరిశీలించిన ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-మద్దిపాడు

పొలాలను కాపాడుకునేందుకు రైతులు నీళ్ల కోసం ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అన్న దాతల కష్టాలు ప్రభుత్వానికి పట్టవా.? అని ప్రజా సంఘాల నాయకులు మండిపడ్డారు. మండల పరిధి లోని నాగన్నపాలెం, గాజులపాలెం, మద్దిపాడు గ్రామా లలో వర్షాభావం దృష్ట్యా ఎండిపోతున్న పైర్లను ప్రజా సంఘాల నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీరు లేక మిరప, పొగాకు పంట పొలాలు ఎండిపోతున్నాయ న్నారు. కొన్ని చోట్ల అధిక మొత్తంలో ఖర్చు చేసి పంట లను కాపాడుకుంటున్నారన్నారు. చెంతనే ప్రాజెక్టు ఉన్నా.. పొలాలు ఎండిపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులోని నీటిని కాల్వలు ద్వారా వదిలి రైతు లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్‌కె.మాబు, రైతు సంఘం మండల నాయకులు కనుపర్తి సుబ్బారావు, జువ్వాజి వెంకట్రామిరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బొమ్మతోటి రఘురామ్, సిఐటియు మండల కార్యదర్శి ఆదిలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



పొలాలను పరిశీలిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

అధిక దిగుబడినిచ్చే వంగడాలనే ఎంచుకోవాలి

కొండపి వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్

ప్రజాశక్తి-కొండపి

పొగాకు బోర్డు మరియు సిటిఆర్ఐ శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన అధిక దిగుబడినిచ్చే వంగడాలను మాత్రమే సాగుకు ఎంచుకోవాలని, లేనియెడల వారి లైసెన్సు పునరుద్ధరణ నిలుపుదల చేయబడుతుందని కొండపి వేలం నిర్వహణాదికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. కొండపి పొగాకు బోర్డు పరిదిలోని పైడిపాడు గ్రామంలో పొగాకు పంట నియంత్రణపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణాధికారి మాట్లాడుతూ రైతులు తమకు ఇచ్చిన కోటా మేరకే పండించాలని, ఏ పరిస్థితుల్లోనూ అధిక విస్తీర్ణంలో నాటడం, అధికంగా పండించడం చేయరాద న్నారు. కౌలు భూములు అద్దె బ్యారనులో పొగాకు సాగు లాభదాయకం కాదు కనుక సొంత భూముల, బ్యారనులు ఉన్నవారు మాత్రమే పొగాకు సాగు చేయడం శేయస్కరమన్నారు. పొగాకుతో పాటు వివిధ రకాల ప్రత్యామ్నాయ పంటలైన కంది, మిరప, శనగ పండించడం ద్వారా ప్రతికూల వాతావరణ మరియు మార్కెట్లో ఒడిదుడుకులు ఎదురైనప్పుడు రైతుల ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చునన్నారు. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ మేనేజర్ వెంకటరావు మాట్లాడుతూ పొటాష్ ఎరువులు వాడటం వల్ల పొగాకు నాణ్యత గణనీయంగా పెరుగుతుందన్నారు. క్రిమిసంహారక మందులు వాడకాన్ని వీలైనంతగా తగ్గించుకొని సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టవలయునన్నారు. ఈ సందర్భంగా పొగాకు రైతులకు మొక్కలు అందజేశారు. కార్యక్రమంలో సినియర్ గ్రేడింగ్ అధికారి టి.సాయికుమార్, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.



పొగాకు రైతులను మొక్కలను అందజేస్తున్న బోర్డు సిబ్బంది

ఎరువులు తీసుకెళ్లాలి

పొగాకు బోర్డులో ఎరువులు బుక్ చేసిన రైతులు వాటికి సంబంధించి బ్యాంకులోను డాక్యుమెంట్లను బోర్డులో సమర్పించి తక్షణమే ఎరువులు తీసుకొని వెళ్లాలని కొండపి పొగాకు బోర్డు వేలం నిర్వహణాదికారి జి.సునీల్‌కుమార్ తెలియచేశారు. శుక్రవారం నాడు కొండపి బోర్డులో బోర్డు సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

పంట నమోదు జాబితాలో

తప్పులుంటే సరి చేయించాలి: ఏవో

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఖరీఫ్-2023 వ్యవసాయ సీజన్‌లో పంట నమోదు జాబితాలో తప్పులుంటే వెంటనే సరిచేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి జి.స్వర్ణలత రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కందులూరు, మల్లవరప్పాడు గ్రామాలలో ఈకేవైసీ నమోదు చేసిన రైతుల జాబితా ప్రదర్శనకు ఏఓ హాజరై పలు సూచనలు చేశారు. ఏఓ స్వర్ణలత మాట్లాడుతూ పంట నమోదు చేసిన రైతుల జాబితా సోషల్ ఆడిట్ సవరణల కోసం అన్ని గ్రామా లలో ఈ నెల 26 నుండి 29వ తేదీ వరకు రైతుల జాబితా ప్రదర్శన, గ్రామ సభలు నిర్వహించడం జరుగు తుందన్నారు. జాబితాలో రైతుల పేర్లు ఏమైనా తప్పులుగా నమోదు అయితే రైతు భరోసా కేంద్రాలలోని వ్యవ సాయ సిబ్బందికి సమాచారం ఇచ్చి వెంటనే తప్పులు సరి చేయించుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సిహెచ్ సుజాత, ఎల్ ఫ్రైసీ రిమాల్, రైతు నాయకులు ఉప్ప లపాటి రామరాజు, ఉప్పుటూరి వెంకటేశ్వర్లు, ఉప్పల పాటి రామ్మూర్తి రాజు, రాఘవరాజు పాల్గొన్నారు.



రైతు జాబితా ప్రదర్శనలో సూచనలిస్తున్న ఏఓ స్వర్ణలత

వధూవరులకు ఆశీర్వాదం

దర్శి: శ్రీ సరస్వతి విద్యా సంస్థల అధినేత ఆవుల వెంకటరమణారెడ్డి, పద్మజల కుమారుడు గంగాశంకర్‌రెడ్డి, శ్రీలతరెడ్డిల వివాహం తాళ్లూరులో శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. వధూవరులను ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, మద్దిశెట్టి రవీంద్ర ఆశీర్వదించారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి



సిఎం జగన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న యాదాల అశోక్‌కుమార్

డాక్టర్ యాదాలకు సిఎం అభినందన

ప్రజాశక్తి-ఒంగోలు

ఎ.పి.ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ యాదాల అశోక్‌కుమార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభినందించారు. శుక్రవారం నాడు డాక్టర్ అశోక్ కుటుంబసభ్యులతో తాడేపల్లి సిఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాలలో పర్యటిస్తూ ఆరోగ్య శ్రీ పథకం గురించి విస్తతంగా ప్రచారం చేస్తున్న అంశాన్ని ఈ సందర్భంగా సిఎంకు వివరించారు. అశోక్ సేవల పట్ల సిఎం జగన్ సంతృప్తిని వ్యక్తం చేశారు. సిఎంను కలసిన వారిలో అశోక్ సతీమణి నాగులుప్పలపాడు జడ్‌పిటిసి డాక్టర్ యాదాల రత్నభారతి, ఆయన కుమార్తె, కుమారుడు ఉన్నారు.

'సర్వే'కు సిద్ధంగా ఉండాలి: ఎంఇఒ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నవంబర్ మూడున నిర్వహించనున్న రాష్ట్ర విద్యా సాధన సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంఇఓలు టి.రవి, ఇవి.రమణయ్య పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్ర విద్యాసాదన సర్వే కోసం పాఠశాలల్లో కేటాయించిన ఆయా తరగతుల విద్యార్థులు వందశాతం హాజరయ్యేలా చూడాలన్నారు. మాదిరి ప్రశ్న పత్రాలను సాధన చేయించాలని తెలిపారు. పరీక్షకు సంబంధించిన విధివిధానాలను వివరించారు. విద్యాశాఖకు సంబంధించిన పలు అంశాలపై ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్‌లు, యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

రేపు డయాబెటిక్ రెటినోపతిపై అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలులోని సర్వ నేత్రాలయ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఆరు గంటలకు డయాబెటిక్ రెటినోపతిపై ఉచిత అవగాహన శిబిరం నిర్వహించనున్నట్లు ప్రముఖ రెటీనా, కంటి వైద్యనిపుణులు డాక్టర్ మానస పెనుమెచ్చ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక రంగారాయుడు చెరువు, వాకర్స్ క్లబ్ వద్ద ఈ శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఉచితంగా బ్లడ్ షుగర్ పరీక్షలు, ఎస్‌పిఒ2 పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి సర్వనేత్రాలయలో ఉచితంగా రెటీనా పరీక్షలు చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.



జేసీబీతో పనులు చేయిస్తున్న దృశ్యం

అభివృద్ధి పనులకు 'మాగుంట' సహకారం

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండలంలోని సంకవాణిగుంటలో అభివద్ధి పనులకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మూడు రోజులు పాటు ఉచితంగా జెసిబిని ఏర్పాటు చేసి పలు రకాల అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారని సంకువానికుంట సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షులు దుగ్గిరాల జయకుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఈతముక్కల ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి సంకువాని గుంటకు వెళ్ళు మార్గంలోని తారు రోడ్డు ఇరువైపులా చిల్ల చెట్లను తొలగించి, రోడ్డు మార్జిన్ గుంటలను పూడ్చడం జరిగిందన్నారు. చెరువు కట్టల వెంబడి చిల్ల చెట్లను తొలగించి పరిసరాలను శుభ్రంగా చేసుకున్నామని తెలిపారు. సుమారుగా రెండు లక్షల రూపాయలు విలువ చేసే పనులు చేసినట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన కొత్తపట్నం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి, అగ్రికల్చర్ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీందర్‌రెడ్డికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఇలాంటి అభివద్ధి పనులు గ్రామంలో ఎన్నో చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు తానికొండ కొండలరావు, సుదర్శన్, బాలకోటయ్య, పి.కొండలరావు, ఎం.బాబూరావు, సిహెచ్.ప్రేమచంద్ పాల్గొన్నారు.



రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

రైతు భరోసా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-శింగరాయకొండ

జరుగుమల్లి మండలం, ఎడ్లూరుపాడు గ్రామ సచివాలయంలో రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్‌ను వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి సంకల్పంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ అత్యంత వేగంగా పూర్తయినట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ అధికారి ఈతముక్కల నిర్మలాకుమారి, పంచాయతీరాజ్ జెఇ కోటా శ్రీహరి, జరుగుమల్లి మండల వైసీపీ అధ్యక్షులు బత్తిన మదనమనోహర్‌రావు, జరుగుమల్లి మండల జేసియస్ ఇంఛార్జి తాటికొండ రామచంద్రరావు, వైస్ ఎంపీపీ చుండూరి శ్రీలత, గ్రామ నాయకులు, చుండూరి సురేష్, కోమ్మలపాటి మధు, పిన్నిక శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పంట నమోదు జాబితా విడుదల

ప్రజాశక్తి-కొండపి

ఖరీఫ్‌లో సాగు చేసిన కంది, మిరప పంటలకు పంట నమోదు చేసిన జాబితా సామాజిక తనిఖీ కోసం శనివారం నుంచి 29వ తేది వరకు రైతు భరోసా కేంద్రంలో ఉంచనున్నట్లు కొండపి-1 విఏఏ వెంకటనారాయణ తెలిపారు. శనివారం నాడు ఉదయం 10.30 గంటలకు కొండపి-1 రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు జాబితా గురించి గ్రామ సభ ఉందని, రైతులు పాల్గొనాలని కోరారు.

కొండపి: మండలంలోని పెట్లూరు గ్రామములో ఖరీఫ్-2023కు సంబందించి ఈ క్రాప్ బుకింగ్ పూర్తి అయిన రైతుల తుది జాబితాను ప్రతి రైతు భరోసా కేంద్రం నందు సామాజిక తనిఖీ నిమిత్తము ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయ అదికారి డి.విజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పెట్లూరు రైతు భరోసా కేంద్రంలో రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ అభ్యంతరాలను పరిశీలించి సరిచేయుటకు అర్హత ఉన్న వాటిని సరిచేసి పైనల్ లిస్టు నవంబర్ 1వ తేదిన తిరిగి ప్రదర్శనకు పెట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పెట్లూరు యంపిటిసి ఆరెతోటి కోటిరత్నం, విఏఏ పద్మ, సిహెచ్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్‌సి కన్వీనర్ సిహెచ్ ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిహెచ్‌సి వైద్యులు అనూష

సురక్షతో ప్రజారోగ్యానికి రక్షణ

ప్రజాశక్తి-కొండపి

ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలన్నదే ప్రభుత్వం ధ్యేయమని పెట్లూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అనూషా అన్నారు. శుక్రవారం నాడు కట్టావారిపాలెంలోని యంఎస్ఆర్ డిగ్రీ కళాశాల నందు కొండపి-2 సచివాలయం పరిదిలోని గ్రామస్తులకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన గ్రామ సభలో డాక్టర్ అనూషా మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రభుత్వం అమలు చేసి ఇంటింటి సర్వే నిర్వహించి.. ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఖరీదైన వైద్యం గ్రామాల్లోనే అందించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులో 325 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రావుళపల్లి కోటరాజు, వైసిపి నాయకులు బొక్కిసం సుబ్బారావు, డాక్టర్లు, ఐ.ప్రియాంక, ఏ.లీనా రాఫెల్, ఐ.దివ్యశ్రీ, జి.రేష్మి పాల్గొన్నారు.

ప్రజల వద్దకే అధికార యంత్రాంగం

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు

ప్రజాశక్తి - రేపల్లె

జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా పరిపాలన యంత్రాంగం ప్రజల వద్దకు వచ్చిందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణరావు చెప్పారు. ప్రత్యేక స్పందన శుక్రవారం స్థానిక శ్రీ ప్రత్తిపాటి సీతా రామయోగిని కళ్యాణ మండపంలో కలెక్టర్ పి రంజిత్ బాషా అధ్యక్షతన నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వయంగా స్వీకరించి అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్నిటిని పరిశీలన, విచారణకు ఆదేశించారు. ప్రజలకు నివాస స్థలాలు, రేషన్ కార్డుల వంటి దీర్ఘకాల సమస్యలన్ని సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన ద్వారా శాశ్వతంగా పరిష్కారం అయ్యాయని అన్నారు. సీఎం ఆదేశాల మేరకు సచివాలయాల సిబ్బంది ప్రజలకు మంచి సేవలందిస్తు న్నారని అన్నారు. మండలంలో సమస్యలు లేకుండా ప్రభుత్వ యంత్రాంగం చిత్తశుద్ధితో


ప్రత్యేక గ్రీవెన్స్‌లో ఎంపి మోపిదేవి వెంకటరమణారావు

పనిచేస్తుందన్నారు. ఎప్పటికప్పుడు పరిష్కరం పొందడం ద్వారా ప్రజలు ఎంతో సంతోషిస్తున్నారని అన్నారు. అధికారులే ప్రజల వద్దకు రావడం ద్వారా సమస్యలు సత్వరం పరిష్కారమవుతాయని అన్నారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. జగనన్నకు చెబుదాం పోర్టల్‌లో వచ్చిన అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణంలో 113అర్జీలు, గ్రామీణ ప్రాంతాల నుంచి 198అర్జీలు నమోదైనట్లు తెలిపారు. 16అర్జీలు పునరావృ తం కావడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. వ్యవసా య శాఖ అధికారులు పని తీరు సరిగా లేదన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించకుండా ఏం చేస్తున్నారని నిలదీశా రు. వ్యవసాయ శాఖలో 8అర్జీలు, మునిసిపాలిటీలో రెండు, రెవెన్యూలో రెండు పునరావృతం అయినట్లు తెలిపారు. మండలంలో 2,376 పక్కా గృహాలు మంజూరైనట్లు తెలి పారు. అందులో 1168 పక్కాగృహాలు పూర్తికాగా మిగిలిన వి వివిధ దశల్లో ఉండడంపై కలెక్టర్ వివరాలు అడిగి తెలు సుకున్నారు. స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేలా లబ్ధిదారు లను చైతన్యం చేయాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ శ్రీధర్, ఆర్డిఓ హెలా షారోన్, చైర్ పర్సన్ కట్ట మంగ, కమిషనర్ విజయసారథి, తహశీల్దారు మల్లికార్జునరావు పాల్గొన్నారు.


ఎంపిడిఒ కార్యాలయంలో చెట్లు కొట్టేసిన అధికారులు

రంగుల పేరుతో చెట్లు కొట్టేశారు.!

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఎంపిడిఒ, తహశీల్దారు కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉన్నాయి. ఈ ప్రాంగణంలో వివిధ రకాల చెట్లు పెరిగి ఆహ్లాదకరంగా ఉన్నాయి. కార్యాలయానికి వచ్చేవారు చెట్ల నీడ కింద సేద తీరుతూ ఉంటారు. కాగా మండల పరిషత్ కార్యాలయం ఇప్పటికే పలు రకాల పగుళ్లతో బీటలు వారి ఉండటంతో అధికారులు మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. కార్యాలయానికి ఉన్న పగుళ్లను మరమ్మతులు చేపట్టి రంగులు వేయాలని నిర్ణయించారు. దీనికి గాను కార్యాలయాన్ని ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను పూర్తిగా తొలగించడంతో అప్పటివరకు ఉన్న కార్యాలయాలు కళ తప్పాయి. దీంతో కొమ్మలు లేక మోడు వారిన చెట్లును చూసి ప్రజలు అరెరే నీడంతా పోయిందే అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయాలను ఆనుకుని ఉన్న కొమ్మల వరకు నరికితే సరిపోతుంది కదా! చెట్లను మోడు బారే విధంగా చేయడం ఎంతవరకు సమంజసమని చర్చించుకుంటున్నారు.


హెచ్‌ఎంల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఒ దేవరాజు

ఎడ్యుకేషనల్ ఎచీవ్‌మెంట్ సర్వే

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నవంబర్ 3నుండి ఎడ్యుకేషనల్ అచీవ్మెంట్ సర్వే జరుగుతుందని ఎంఇఒ2 నీలం దేవరాజ్ తెలిపారు. స్థానిక ఎంఆర్‌సి భవనంలో ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. గుర్తింపు పొందిన పాఠశాలల్లో ఐదుగురు కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న 3, 6, 9తరగతి విద్యార్థులకు ఆంగ్లం, గణితం వంటి సబ్జెక్టుల్లో పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. 3వ తరగతి విద్యార్థులు సబ్జెక్టులలోనూ, 6, 5, 9, 8వ తరగతి విద్యార్థులకు ఆయా తరగతుల సబ్జెక్టుల్లో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో పరీక్షల నిర్వహణ ఉంటుందని అన్నారు. 3వ తరగతి విద్యార్థులకు 40మార్కులకు 60నిమిషాల సమయం, 6వ తరగతి విద్యార్థులకు 50మార్కులకు 75నిమిషాలు, 9వ తరగతి విద్యార్థులకు 60మార్కులు 90 నిమిషాలు సమయం ఉంటుందన్నారు. స్థానిక కెఎస్‌కె బాలికల డిగ్రీ కళాశాల విద్యార్థినులు పరీక్షలను పర్యవేక్షిస్తారని తెలిపారు. ప్రశ్నా పత్రాలను సీల్ కవర్లో జిల్లా విద్యా కేంద్రానికి తరలిస్తామని తెలిపారు.


ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

ట్రై సైకిళ్లు అందజేత

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

సమాజ సేవలో రోటరీ క్లబ్ ముందుంటుందని రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లూరి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు అన్నారు. సంపత్ నగర్, విజయనగర్ కాలనీలకు చెందిన గుంజి రేణుక, అంబటి నాగేశ్వరరావు ట్రై సైకిల్ లేక తమ దైనందిన జీవితంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రోటరీ క్లబ్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన రోటరీ అధ్యక్షులు తాళ్లూరి సాంబశివరావు వెంటనే ట్రై సైకిళ్లను తెప్పించి శుక్రవారం స్థానిక ఎఫర్ట్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో రోటరీ గ్రామ వికాస్ చైర్మన్ జాష్టి వెంకట మోహనరావు, అసిస్టెంట్ గవర్నర్ ఇంటూరి ఆంజనేయులు, జాష్టి సాంబశివరావు, షేక్ ఖాజా హుస్సేన్ పాల్గొన్నారు.

కుళాయి నీళ్లతోనే ఆరోగ్యం

జలజీవన్ మిషన్ సెంట్రల్ టీం సభ్యుల సూచన

ప్రజాశక్తి - పంగులూరు

పంచాయతీ అందించే కులాయి నీళ్లే ఆరోగ్యానికి ఎంతో మేలని జల జీవన మిషన్ సెంట్రల్ టీం సభ్యులు సూచించారు. గత మూడు రోజుల నుండి మండలంలో సెంట్రల్ టీం సభ్యుల బృందం పంగులూరు, జనకవరం, కొండమూరు, జాగర్లమూడి వారిపాలెం గ్రామాలలో పర్యటించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. బృంధం సభ్యులు జగ్జీత్ సింగ్ సోది, శశిర్ బషీర్ మాట్లాడారు. వాటర్ ప్లాంట్స్ లోని నీళ్లు, బాటిల్స్ నీళ్లు తాగటం వలన అనేక అనర్థాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ఆ నీటిలో క్యాల్షియం, మాంగనీసు, పొటాషియం మొదలైన కెమికల్స్ వాడటం వలన నీటి నుంచి వేరు పడతాయని తెలిపారు. మనుషుల ఎముకల్లో పట్టుత్వం తగ్గిపోయి త్వరగా కాళ్ల నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, ఒళ్ళు నొప్పులు వస్తాయని చెప్పారు. పంచాయతీ అందిస్తున్న మంచినీటిని పరీక్షించారు. ఈ నీటిలో ఫ్లోరింగ్ తగుపాళ్ళలో ఉందని తెలిపారు. ఈ నీళ్లు ఆరోగ్యవంతమైనవని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి పంచాయతీ ఆధ్వర్యంలో కుళాయి కనెక్షన్ ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన నీరు అందే అవకాశం ఉందని చెప్పారు. పరిసరాల పరిశుభ్రతను


సమావేశంలో కేంద్రబృంధం సభ్యులు జగ్జీత్ సింగ్ సోది

పాటించాలని అన్నారు. లేకుంటే అనేక రకాల సూక్ష్మజీవులు చేరి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ప్రతి 15రోజులకు ఒకసారి పంచాయితీ వాటర్ ట్యాంకులను బ్లీచింగ్‌తో కడగాలని అన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామంలోని చెత్తను ఎలా సద్వినియోగం చేసుకోవచ్చో పారిశుధ్య కార్మికులకు తెలిపారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేతులు శుభ్రత గురించి వివరించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, డిఈ శ్రీనివాసులు, ఎంపీడీఓ రామాంజనేయులు, ఈఓఆర్డి రాంబాబు, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శివయ్య, బాపట్ల, ప్రకాశం జిల్లాల జల జీవన మిషన్ ప్రాజెక్టు మేనేజర్ కిరణ్ కుమార్, సుధీర్, కె మోహనరావు, తేజ, సంగీత్, బి రవి, పంచాయతీ సెక్రటరీ సునీత పాల్గొన్నారు.

ఈ క్రాప్ నమోదును పరిశీలించుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ఖరీఫ్ సీజన్‌లో రైతులు సాగు చేసిన వరి పంటపై వ్యవసాయ సిబ్బంది చేపట్టిన ఈ క్రాప్ నమోదును రైతులు పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారులకు తెలపాలని సర్పంచ్ దారా రవికిరణ్మయి సూచించారు. స్థానిక ఆర్‌బికె శుక్రవారం ఈ క్రాఫ్ట్ నమోదు పత్రాలను ఆమె ఆవిష్కరించారు. పత్రాల్లో ఉన్న పేర్లను రైతులకు చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేనట్లయితే మూడు రోజుల్లోగా విఏఏలకు అందజేస్తే నమోదు చేస్తారని ఎఒ జి మీరయ్య తెలిపారు. ఐలవరంలోని ఆర్‌బికెలో సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు ఈ క్రప్ నమోదు పత్రాలను ఆవిష్కరించారు. వెల్లటూరు పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన నమోదు పత్రాల ఆవిష్కరణలో ఎంపీపీ డివి లలిత కుమారి పాల్గొని రైతులకు సూచనలు చేశారు. సర్పంచి చౌటూరు లక్ష్మి ఈ క్రాప్ నమోదు పత్రాలను రైతులకు చదివి వినిపించారు. కార్యక్రమంలో వీఏఏ మైత్రి, ఎఎంసి డైరెక్టర్ కౌతరపు శ్రీనివాసరావు, నాయకులు చెన్నయ్య, రవీంద్ర, హేమ సుందరరావు పాల్గొన్నారు.

చెరుకుపల్లి : మండలంలోని ఆర్‌బికెల్లో ఈ కాపు బుకింగ్, ఈ కేవైసీ వివరాలను ప్రదర్శించినట్లు ఎఒ టి బాలాజీ గంగాధర్ తెలిపారు. మండలంలోని 17రైతు భరోసా కేంద్రాలలో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 29లోగా ఆర్‌బికెల్లో సంప్రదించాలని కోరారు.

పంగులూరు : సామాజిక తనిఖీ కోసం ఈ క్రాపు నమోదు చేసిన ముసాయిదా జాబితాను రైతు భరోసా కేంద్రాల వద్ద ఉంచినట్లు ఎఒ సుబ్బారెడ్డి తెలిపారు. ముప్పవరంలోని రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం రైతులతో ఆయన మాట్లాడారు. ఈనెల 29లోపు సవరణలు ఉంచే అధికారులకు సూచించి సరిచేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు జాగర్లమూడి దినేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వేటపాలెం : రైతు భరోసా కేంద్రంల్లో ఈ క్రాఫ్ జాబితాను ప్రదర్శించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ సత్తార్ తెలిపారు. మండలంలోని దేశాయిపేట ఆర్‌బికెలో విఏఏ, విహెచ్ఏ, ఏఈఓలతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ క్రాప్‌కి సంబంధించి జాబితా మొత్తం చదువుతూ గ్రామసభ పెట్టాలని ఆదేశించారు. ఎంపీసీఐ ఇన్ ఆక్టివ్ కేసెస్‌ని పోస్ట్ ఆఫీస్‌లో ఎకౌంట్లో ఓపెన్ చేయించాలని పేర్కొన్నారు. పంట కోత ప్రయోజనాలు ఏమన్నా ఉంటే వాటిని పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎఫ్రాయం, ఎఒ కాశీ విశ్వనాథ్, సుమతి, సరిత పాల్గొన్నారు.

అద్దంకి : ఖరీఫ్ సీజన్ ఈ పంట నమోదు పూర్తి అయినందున సోషల్ ఆడిట్ కొరకు ముసాయిదా జాబితా అన్ని అర్బికె కేంద్రాలలో ప్రచురించినట్లు ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. రైతులందరూ తమ పేర్లు సరిచూసుకుని ఏమైనా తప్పులు ఉంటే గ్రీవెన్స్ ద్వారా సరిచేసుకోవాలని తెలిపారు. ఈ నెల 29వరకు ఈ ప్రక్రియ ఉంటుందని తెలిపారు. 30న తుది నివేదిక ప్రచురిస్తామని తెలిపారు. తిమ్మాయపాలెంలో జరిగిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో మండలంలో మొత్తం 6501ఎకరాలు ఈ పంట నమోదు చేసినట్లు తెలిపారు.


మాట్లాడుతున్న నవతరం పార్టీ అధ్యక్షులు సుబ్రమణ్యం

అవినీతి లేనిది ఎక్కడ?

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

అవినీతి రహిత పాలన ఎక్కడుందో సిఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పాలని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. నేనున్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఆయన శుక్రవారం మార్టూరులో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సచివాలయాల నుండి రాష్ట్ర స్థాయి వరకు అవినీతి రాజ్యమేలుతుందని ఆరోపించారు. పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల పరిధిలోని వైసిపి నాయకుల కనుసన్నల్లో గ్రానైట్, గ్రావెల్ దందా పోలీసుల సహకారంతో యథేచ్ఛగా నడుస్తున్న సంగతి సిఎంకి తెలియదాని ప్రశ్నించారు. వైసిపి ఇంచార్జిని నమ్మి ఓట్ల తొలగింపులో సహకరించిన ఒక సీఐ, ముగ్గురు ఎస్ఐలు క్రమశిక్షణ చర్యలకు గురయ్యారని అన్నారు. నలుగురు పోలీస్ అధికారుల సస్పెన్షన్ ఒక గుణపాఠమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నలమాల తిరుపతిరావు, చిలకలూరిపేట ఇంఛార్జి బత్తుల అనిల్, పట్టణ అధ్యక్షురాలు షేక్ షమ్మీ, మార్టూరు మండలం అధ్యక్షుడు చెరుకూరి సుబ్బారావు, సిద్దు ఆత్మలింగాచారి, గోనుగుంట్ల వెంకట సుబ్బారావు, కొత్తమాసు నాగేశ్వరరావు, నార్నె రమేష్ బాబు పాల్గొన్నారు.

రికార్డులను నమోదు చేయాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

అంగన్వాడీ కార్యకర్తలు తప్పనిసరిగా సంబంధిత రికార్డులను నమోదు చేయాలని అమర్తలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ విజయలక్ష్మి సూచించారు. భట్టిప్రోలు సెక్టార్ పరిధిలోని ఐలవరంలో శుక్రవారం సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఎప్పటికప్పుడు పిల్లల హాజరు శాతాన్ని పట్టికలో నమోదు చేయాలని కోరారు. పౌష్టికాహారాన్ని గర్భిణీ, బాలింతలు, చిన్నారులకు అందించి రికార్డులో నమోదు చేయాలన్నారు. ప్రీ స్కూల్ విద్యార్థులకు ఆటపాటలతో కూడిన విద్యను అందించాలని సూచించారు. రికార్డుల నమోదులో లోపాలు కనిపిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. కేంద్రాల నిర్వహణలో సమయపాలన పాటించాలని అన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ అరుణ్ కుమారి, సెక్టార్ సూపర్వైజర్లు బేబీ స్వర్ణలత, రమణ పాల్గొన్నారు.

'పోడియం' బహూకరణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక వాసవి దేవస్థానంనకు తెనాలి, విజయవాడకు చెందిన ఎంఎన్ రావు అసోసియేట్స్ ఆధ్వర్యంలో రూ.35వేల విలువైన టేకు స్టేజి స్పీకర్ పోడియంను శుక్రవారం అందజేశారు. స్వర్గీయ మానేపల్లి నరసింహారావు ధర్మపత్ని లక్ష్మీసరోజిని చేతుల మీదగా దేవస్థానం కమిటీ అధ్యక్షులు పూనుగుంట్ల సాయిబాబాకు అందజేశారు. ఈ మేరకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు చుండూరు మోహనరావు, శనగపల్లి సాంబశివరావు పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్‌కు వైసిపి గ్రహణం

- నాడు టెండర్లు రద్దుచేసి నేడు రీ టెండర్ల హడావుడి
- ఎన్నికల కోసమే మళ్లీ తెరపైకి గుంటూరు ఛానల్ పనులు
- వైసిపి పాలనలో నాలుగేళ్లుగా అన్నదాతలకు ఇబ్బందులు
- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపణలు

ప్రజాశక్తి - పర్చూరు

పర్చూరు ప్రాంతానికి సాగు, త్రాగునీరు సమృద్ధిగా అందించి సస్య శ్యామలం చేసే గుంటూరు ఛానల్ పొడిగింపు పనులకు వైసీపీ ప్రభుత్వమే పెద్ద గ్రహణంగా మారిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమంలో పర్చూరులో శుక్రవారం పాదయాత్ర నిర్వహించారు. టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబును ఒప్పించి రూ.275కోట్లు మంజూరు చేయించి టెండర్లు పిలిచామని అన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత టెండర్లను రద్దు చేసిందన్నారు. నాలుగున్నర ఏళ్ళు గడిచినప్పటికీ ఇప్పటివరకు గుంటూరు ఛానల్ ఉసెత్తలేదన్నారు. ఎన్నికల సమయంలో రీ టెండర్ లంటూ హడావుడి చేస్తుందన్నారు. చిత్తశుద్ధి ఉంటే నాలుగున్నర ఏళ్లుగా ఏ ఒక్కరోజు కూడా ఈ పనులపై ఎందుకు దృష్టి సారించలేదని ప్రశ్నించారు. కొమ్మమూరు కాలువ, సాగర కాలువ మధ్యలో ఉన్న



జనసేన కార్యకర్తలతో ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

పర్చూరుకు నేటి కొరత ఉందన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలనే ఆశయంతో చంద్రబాబు గుంటూరు ఛానల్ పొడిగింపుకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. కానీ వైసిపి ప్రజా సంక్షేమాన్ని వదిలేసి దోపిడీ, దౌర్జన్యం, అరాచకంపై దృష్టి పెట్టిందని అన్నారు. చంద్రబాబు తోనే రాష్ట్రం పురోగతి సాధిస్తుందన్నారు. చంద్రబాబుపై కుట్రపూరితంగా అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. చంద్రబాబుపై నమ్మకం, రాష్ట్ర భవిష్యత్తు కోసం పవన్ కళ్యాణ్ సరైన సమయంలో జతకట్టి మంచి నిర్ణయం తీసుకున్నారని అన్నారు.

ఏలూరికి ఘన స్వాగతం

పర్చూరులో ఒకటో వార్డులో తలపెట్టిన మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమానికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. తొలిత అద్దంకి నాంచారమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. చెరువును పరిశీలించారు. స్థానిక కమ్మదొడ్డి, ఎస్టీ కాలనీ ప్రాంతాలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. టిడిపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప ఎలాంటి పురోగతి లేదన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, గ్రామ అధ్యక్షుడు అగ్నిగుండాల వెంకటకృష్ణ, నాయకులు బుల్లిబాబు మల్లికార్జునరావు, హరిప్రసాద్, శివ, ఆకుల శ్రీను, తులసి శ్రీను, కొమ్మలపాటి శ్రీను, సుమన్, జగన్, ఉప్పుటూరు నరేందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న ఎంఎల్ఎ బలరాం

వాలంటీర్ల నియామకం

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని అక్కాయపాలెం పంచాయతీ లక్ష్మీపురం యానాది సంఘం నూతన వాలంటీర్ల నియామక పత్రాలను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి శుక్రవారం అందజేశారు. చీరాల ఆర్అండ్‌బి అతిధి గృహం నందు పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ కాశీవిశ్వనాథం, పంచాయతీ కార్యదర్శి పరణం పూర్ణకుమారి ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి నియామక పత్రాలను అందజేయాలని కోరారు. వారి విజ్ఞప్తి మేరకు జోష్ణ, సాయికుమార్‌లకు నియామక పత్రాలను అందజేశారు. విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచి జంగిలి రామారావు, కర్ర వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్, బుజ్జిమ్మ పాల్గొన్నారు.



విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్ఐ రసూల్

విద్యార్థులు అప్పగింత

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

పట్టణంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న ముగ్గురు విద్యార్థులు గురువారం ఉదయం 10గంటలకు పాఠశాలకు వెళ్ళి తిరిగి ఇంటికి రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను సంప్రదించారు. పట్టణంలో వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో ఎస్ఐ షేక్ నాయబ్ రసుల్‌కు ఫిర్యాదు చేశారు. మూడు బృందాలుగా ఏర్పడి పోలీసులు దర్యాప్తు చేశారు. వారిలో ఒక బృందం తోటి విద్యార్థులను విచారించారు. రెండవ బృందం బహిరంగ ప్రదేశాలలో గాలిస్తుండగా మరొక బృందం సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. స్థానిక బస్టాండుకు వెళ్ళినట్లు తెలిసింది. పోలీస్ అధికారులు జిల్లా పోలీస్ యంత్రాంగాని అప్రమత్తం చెశారు. పర్చూరు పోలీస్ స్టేషన్ గస్తీ సిబ్బంది పర్చూరు బస్టాండులో శుక్రవారం వేకువజామున 4గంటల సమయంలో విద్యార్థులను గుర్తించి ఇంకొల్లు ఎస్ఐకి సమాచారం అందించారు. ముగ్గురు విద్యార్థులకు ఇంకొల్లు పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇచ్చి తల్లి దండ్రులకు క్షేమంగా అప్పగించారు. తక్కువ వ్యవధిలోనే విద్యార్థుల ఆచూకీ కనుగొన్న ఇంకొల్లు ఎస్ఐ, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - అమర్తలూరు (చెరుకుపల్లి)

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే ఉచితంగా పరీక్షలు చేసి అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు ఎంపీడీఓ షేక్ మహబూబ్ సుభాని అన్నారు. వైద్యశిభిరం అమర్తలూరు మండలం ఇంటూరులో శుక్రవారం నిర్వహించారు. 1009మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు.

పర్చూరు : మండలంలోని ఏదుబాడులో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం శుక్రవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 418మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ జెప్సీరాణి, డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ విశాల్, డాక్టర్ చరణ్, డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో సర్పంచి కట్టా సుబ్బాయమ్మ, ఎంపీడీఓ వి ప్రద్యుమ్నకుమార్, ఎంఈఓ2 వెంకటరామయ్య, కార్యదర్శి నాగజ్యోతి, ఈఓఆర్డి ఎ రామకృష్ణ, ఎంపీటీసీ కట్ట జగదీశ్వరరావు పాల్గొన్నారు.

అంధకారంలో వీధులు

ప్రజాశక్తి - వేటపాలెం

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి వలన వీధి దీపాలు ఆరిపోయాయి ఉదయం 10గంటల నుండి రాత్రి 7గంటల వరకు అసలు కరెంట్ లేక ప్రజలు అవస్థ పడ్డారు. స్థానిక రైల్వే స్టేషన్‌కి సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తొలగించి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న పిల్లల పార్కులో ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుండి పనులు చేయటానికి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పనిచేశారు. దీంతో 9గంటలసేపు ఆ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలో విద్యుత్ తొలగించారు. ఎట్టకేలకు రాత్రి 7గంటలకు విద్యుత్ పునరుద్ధరించారు. దీంతో ప్రజలు ఊపిరి పిలుచుకున్నారు. అయినప్పటికీ వీధి లైట్లు వెలగ పోవడంతో వృద్ధులు, చిన్నపిల్లలు, ద్విచక్ర వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వీధిదీపాలు ఇవ్వక పోవడంపై విద్యుత్ ఏడిఈ శ్రీనివాసరావును వివరణ కోరేందుకు ఫోన్ చేస్తే ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు. దీని పట్ల స్థానిక ప్రజలు విద్యుత్ శాఖ అధికారులను తీవ్రస్థాయిలో విమర్శించారు.

రక్తదానం చేసిన ఎస్ఐ

ప్రజాశక్తి - పంగులూరు

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్రమైన బాపట్లలో జరిగిన రక్తదాన శిభిరంలో రేణింగవరం ఎస్ఐ తిరుపతిరావు, ఆయన సిబ్బంది రక్త దానం చేశారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు బాపట్ల టీటీడీ కల్యాణ మండపంలో రక్త దాన శిబిరం శుక్రవారం నిర్వహించారు. ఎస్ఐ తిరుపతిరావుతోపాటు హెడ్ కానిస్టేబుల్ కె ఆదినారాయణరెడ్డి, ఆర్ అంకయ్య రక్తదానం చేశారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ వకుల్ జిందాల్ అభినందించి ప్రశంసా పత్రాన్ని అందించారు.

చీరాల : రక్తదానంతో మరొకరికి పునర్జన్మనిచ్చి ప్రాణదాతలు కావాలని ఎస్పీ వకూల్ జిందాల్ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా బాపట్ల టిటిడి కళ్యాణ మండపంలో రక్తదాన శిభిరం ఎస్‌పి పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల మండలం ఈపురిపాలెం ఎస్ఐ జనార్ధన్ రక్తదానం చేశారు. రక్తదానం చేయడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కావున యువత రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. రక్తదానం అనంతరం ఎస్ఐ జనార్ధన్‌కు ఎస్పీ వకుల్ జిందాల్ ప్రశంసా పత్రాన్ని అందజేసారు.

సైకిల్ యాత్రతో గొట్టిపాటి నిరసన

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ చేపట్టిన సైకిల్ యాత్ర 14వ రోజుకు చేరింది. మండలంలోని గొర్రెపాడు నుంచి యాత్ర ప్రారంభించారు. చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, అంకమతల్లి దేవాలయంలో పూజలు చేశారు. కూకట్లపల్లి, ఎస్ఎల్ గుడిపాడు మీదుగా సుజాత నగర్, రామాంజనేయపురం, భూసావారిపాలెం, ముక్తేశ్వరం, సూరేపల్లి గ్రామంలోని ఎస్‌సి కాలనీ వరకు సాగింది. వైసిపి కక్ష రాజకీయాలు పరాకాష్టకు చేరాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. దళితులపై దమన కాండను సాగిస్తుందని అన్నారు. విదేశీ విద్య, ఎన్టీఆర్ స్టడీ సర్కిల్స్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటివాటిని రద్దు చేసి దళితులను చదువుకు దూరం చేశారని ఆరోపించారు. ప్రజావేదిక కూల్చి వికృతానందం పొందిన జగన్ నాలుగున్న రేళ్లలో కట్టింది మాత్రం శూన్యమని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వం కట్టిన నిర్మాణాల్లోనే పాలన చేస్తూ తన వల్ల ఏమీ కాదని తేల్చి చెప్పేశాడని అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు గ్రామాల్లో ఓట్ల తొలగింపులు, చేరికలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు.



సైకిల్ యాత్రలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్

పక్కనున్న పర్చూరులో ఓటరు జాబితా సవరణలో అధికార పార్టీ నేతలు చెప్పినట్లుగా సహకరించిన పోలీసు అధికారులను ఎన్నికల కమిషన్ సస్పెండ్ చేసిందని గుర్తు చేశారు. అధికారులకు కనువిప్పు కావాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మల్లీనీడి గోవిందరావు, మల్లనీడి మహేష్, ఇప్పల అంజిరెడ్డి, ధూళిపాల వీరాంజనేయులు, బండారు శేషయ్య, మందలపు సుధాకర్, టిడిపి మండల అధ్యక్షులు ఇశ్రాయేలు, దద్దాల కిషోర్ బాబు, దద్దాల అంజయ్య, దూళిపాల హనుమంతరావు, పూర్ణయ్య పాల్గొన్నారు.

వైసిపికి బుద్ధి చెప్పాలి

టిడిపి నియోజకవర్గ విస్తృత సమావేశాల్లో నేతలు



సైకిల్ యాత్రలో నరేంద్రవర్మ

ప్రజాశక్తి - బాపట్ల

వైసిపి రాక్షస పాలన గదిగే వరకు పోరాటం చేయాలని టిడిపి ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ కార్యకర్తలను కోరారు. చంద్ర బాబు అక్రమ అరెస్టుకు నిరసనగా నిజం గెలవాలి - సైకిల్ యాత్రను నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయం నుండి సైకిల్ యాత్ర శుక్రవారం ప్రారంభించారు. నరసాయపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. బాబుతో నేను కరపత్రాలు పంపిణి చేశారు. సైకిల్ యాత్ర వెదుళ్ళపల్లి, మురుకొండపాడు, కంకటపాలెం, నర్సాయపాలెం, జమ్ముల పాలెం మీదుగా తిరిగి బాపట్ల చేరుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సలగల రాజశేఖర్ బాబు, దొప్పలపూడి రామ్మోహన్‌రావు, ముక్కామల శివ, తాత జయ ప్రకాష్ నారాయణ, గొల్లపల శ్రీనివాస రావు పాల్గొన్నారు.

కొల్లూరు : వేమూరు నియోజకవర్గ టిడిపి విస్తృత సమావేశం స్థానిక ఎంప్లాయిస్ క్రియేషన్ క్లబ్ నందు శుక్రవారం నక్క ఆనందబాబు అధ్యక్షతన నిర్వహించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజా ధనాన్ని వైసీపీ నేతలు దోపిడీ చేయడం, ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. మాజీ మంత్రి నక్క ఆనందబాబు మాట్లాడుతూ టిడిపి ఎన్నో సంక్షోభాలు చూసిందని అన్నారు. చంద్రబాబు అరెస్టు లాంటి సంక్షోభం ఎప్పుడూ రాలేదని అన్నారు. దీనిని కూడా అందరం కలిసి ఎదుర్కొందామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మమ్మినేని వెంకటసుబ్బయ్య, టిడిపి కొల్లూరు కన్వీనర్ మైనేని మురళీకృష్ణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబు, వేమూరు ఎఎంసి మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ్ బాబు, టిడిపి బట్టిపోలు మండల కన్వీనర్ వాక శేషుబాబు పాల్గొన్నారు

చీరాల : వైసీపీ రాక్షస పాలనకు ప్రజలు చరమ గీతం పాడాలని టిడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్య అన్నారు. టిడిపి నియోజకవర్గ విస్తృత సమావేశం శుక్రవారం నిర్వహించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసి నిర్బంధించారని



మాట్లాడుతున్న ఎంఎం కొండయ్య



మాట్లాడుతున్న నక్క ఆనందబాబు

అన్నారు. కోర్టుకి వివరాలు యివ్వకుండా కాలయాపన చేస్తూ వేధించటం తగదు అన్నారు. ఇలాంటి దుర్మార్గ చర్యలను ఖండిస్తున్నట్లు కొండయ్య తెలిపారు. కార్యక్రమంలో నాతాని ఉమామహేశ్వరరావు, జనసేన జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, మామిడాల శ్రీనివాసరావు, టిడిపి మాజీ జెడ్‌పిటిసి గుద్దంటి చంద్రమౌళి, నాసిక వీర భద్రయ్య, షేక్ సుభాని, మానం శ్రీనివాసరావు, సయ్యద్ ముతహర్, నందం లావణ్య, చింతా రామకృష్ణారావు, కౌతరపు జనార్ధనరావు, పిన్నిబోయిన చింతారావు, ఉసురుపాటి సురేష్, కొమ్మనబోయిన రజని, గజవల్లి శ్రీనివాస రావు, గంజి పురుషోత్తం, బొగ్గుల పార్థసారధి, గుత్తి వీరప్రసాదరావు, యాతం విజయ్, చైతన్య కుమార్, వంకా హరికృష్ణ, పలగొర్ల బాలసుబ్రహ్మణ్యం, పృధ్వి లలిత మోహన్, జాగాబత్తుని పోతురాజు, పేరిశెట్ల బాలచంద్ర, గుర్రం వెంకటేశ్వర్లు, నక్కల వెంకటేశ్వర్లు, బుద్ధి బసవాచారి పాల్గొన్నారు.

పర్చూరు నియోజకవర్గంలో

తేలని ఫారం-7 పంచాయితీ

దరఖాస్తుల వ్యవహారం మరో వారం రోజులు పట్టే అవకాశం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితాను శుక్రవారం జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విడుదల చేశారు. జిల్లాలో 2023 జనవరి నుంచి అక్టోబరు 27 నాటికి మొత్తంగా 15,521 మంది ఓటర్లు మాత్రమే పెరిగారు. వీరందరూ 18 ఏళ్ల నిండి కొత్తగా ఓటు హక్కు పొందిన వారుగా తెలుస్తోంది. అయితే పర్చూరు నియోజకవర్గంలో ఫారం-7 దరఖాస్తులపై రాష్ట్రస్థాయిలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో అందరిచూపూ పర్చూరు ఓటర్ల జాబితాపైనే ఉంది. ప్రస్తుతం ప్రకటించిన ఓటర్ల సవరణ జాబితా ప్రకారం పర్చూరు నియోజకవర్గంలో 1,947 ఓట్లు మాత్రమే పెరిగాయి. గతంలో పర్చూరులో 2,25,139 మంది ఓటర్లు ఉండగా శుక్రవారం ప్రకటించిన జాబితా ప్రకారం సదరు ఓట్లు 2,27,086కు పెరిగాయి. పర్చూరు నియోజకవర్గంలో జూలై నెలలో ప్రారంభం అయిన ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియలో భాగంగా ఫారం-7 ధరఖాస్తులు 14,253, ఫారం-6 దరఖాస్తులు 6 వేలు, ఫారం-8 దరఖాస్తులు మరో 6 వేల వరకు వచ్చాయి. మొత్తంగా ఒక్క పర్చూరు నుంచి 26 వేల దరఖాస్తులు వచ్చినట్లయింది. ఇందులో ఫారం-7 ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 4 వేల వరకు మరణించిన వారివి ఉంటాయని తెలుస్తోంది. మరో నాలుగు వేల దరఖాస్తులను కొందరు వ్యక్తులు గంపగుత్తగా దాఖలు చేశారు. వీరిలో అర్హులు అధికంగా ఉన్నట్లు చెబుతున్నారు. మిగిలిన ఆరు వేల దరఖాస్తుల్లో వలసలు వెళ్లినవారు, అడ్రస్ మార్పుల వారు ఉంటారని తెలుస్తోంది. దరఖాస్తుల విచారణ విషయాన్ని పర్చూరులోని అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు సీరియస్‌గా తీసుకున్న క్రమంలో ఫారం-7 దరఖాస్తుల విచారణ జరుపుతున్న త్రిసభ్య కమిటీ సభ్యులు ఆచీతూచీ వ్యవహరిస్తూ... పక్కా రికార్డు ఆధారాలతో సర్వే చేస్తున్న క్రమంలో తుదిజాబితా తయారుకు మరింత ఆలస్యం అవుతుందని చెబుతున్నారు. పర్చూరు ఓటరు అంశం మొత్తం ఎన్నికల కమిషన్, కోర్టుల పరిధిలో చేరి ఉన్న నేపథ్యంలో ఏమాత్రం పొరపాట్లు జరిగినా తమ ఉద్యోగాలకే ప్రమాదం నెలకొన్నందున తగిన జాగ్రత్తలతో అధికారులు ముందుకు వెళుతున్నారు. అందువల్ల పర్చూరులో ఫారం-7 దరఖాస్తుల వ్యవహారం తేలేందుకు మరో వారం రోజులు పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది.

రక్తదానం చేయండి..ప్రాణదాతలు కండి

బాపట్ల ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల

రక్తదానం చెయ్యండి... ప్రాణపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడండి అని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ రక్తదాతలకు పిలుపునిచ్చారు. శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం బాపట్ల పట్టణంలో టిటిడి కళ్యాణ మండపంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తలసేమియా నీడ్స్ బ్లడ్ సెంటర్ గుంటూరు వారి సారథ్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్పీ వకుల్‌జిందాల్ ప్రారంభించారు. జిల్లావ్యాప్తంగా పోలీస్‌స్టేషన్లలో, ఏఆర్ విభాగంలో విధులు నిర్వహించే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని పౌరులు, ఆటో డ్రైవర్లు, ప్రజలు మొత్తం 174 మంది శిబిరంలో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిని జిల్లా ఎస్పీ స్వయంగా అభినందించి పళ్ళు, ఫ్రూట్ జ్యూస్ అందజేశారు. రక్తదాతల సమాజసేవకు గుర్తుగా సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మనం దానం చేసే ప్రతి ఒక్క రక్తపు బిందువు మరొకరికి ప్రాణం పోసే అమత బిందువు అవుతుందన్నారు. పోలీసు అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 31 వరకు జిల్లాలో నిర్వహించే పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల డి.ఎస్.పి టి.వెంకటేశులు, ఎ.ఆర్ డి.ఎస్.పి ఎమ్.డి.హెచ్ ప్రేమ్ కుమార్, ఎస్.బి సిఐ వి.సూర్యనారాయణ, అడ్మిన్ ఆర్.ఐ ఎల్.మన్మధరావు, వెల్ఫేయిర్ ఆర్.ఐ బి. శ్రీకాంత్‌నాయక్, హెూంగార్డ్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్ పాల్గొన్నారు.

బ్యాంకును లాభాల బాటలో నడిపిస్తా

పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ వైఎం.ప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు గడచిన ఆర్థిక సంవత్సరానికి లాభాల బాటలో నడిచిందని, భవిష్యత్తులో లాభాల బాటలో నడిపిస్తామని బ్యాంకు ఛైర్మన్ వై ఎం ప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక పిడిసిసి బ్యాంకు కార్యాలయంలో శుక్రవారం 68వ మహాజన సభ నిర్వహించారు. పాలకవర్గ సభ్యులు అధికారులు పిఎసిఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ మాట్లాడుతూ ప్రధానంగా విదేశీ విద్య కోసం వ్యవసాయ రంగ రైతులకు రుణాలు ఇచ్చేందుకు తీర్మానం చేశామన్నారు. వాణిజ్య బ్యాంకు లాగానే కార్, బైక్, హౌసింగ్ లోన్లు, పాల వెల్లువ వంటి స్కీముల ద్వారా ఆర్థికంగా అభివద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందిస్తామన్నారు. బ్యాంకు సిఇఒ వై ప్రకాష్, ప్రొఫెషనల్ డైరెక్టర్ వరప్రసాద్ రెడ్డి, డైరెక్టర్స్ సయ్యద్ నూర్ అహ్మద్, బొడ్డు జయరామి రెడ్డి, ఆప్కాబ్ డిజిఎం ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

రుణాలివ్వటం అభినందనీయం

ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ద్వారా విదేశీ విద్య కోసం వ్యవసాయ రైతులకు రుణాలు అందించటం అభినందనీయమని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఒంగోలులోని పిడిసిసి బ్యాంక్ కార్యాలయంలో ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వై ఎం ప్రసాద్ రెడ్డిని ఒంగోలు ఎంపి అభినందించారు. తొలుత ఎంపీ మాగుంటకు ఛైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, సీఈవో ప్రకాష్, వరప్రసాద్‌రెడ్డి, సంఘ అధ్యక్షులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం ప్రాంతాన్ని..

కరువు ప్రాంతంగా ప్రకటించాలి

ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి వెంకటరావు డిమాండ్



పంటలను పరిశీలిస్తున్న రైతుసంఘం నాయకులు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు డిమాండ్ చేశారు. పశ్చిమ ప్రకాశంలో శుక్రవారం పర్యటించారు. తర్లుపాడు మండలంలోని గానుగపెంట, పెద్దదోర్నాల మండలంలోని చిన్నదోర్నాల, చిన్న గుడిపాడు, పెద్దారవీడు మండలంలోని మద్దలకట్ట, సానికవరం గ్రామాల్లోని పంట పొలాలను పరిశీలించారు. అక్కడి రైతులతో మాట్లాడారు. తర్లుపాడు మండలంలోని గానుగపెంట గ్రామంలో రైతులు, ప్రజల కష్టాలు తెలుసున్న పమిడి వెంకటరావు చలించిపోయారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు మాట్లాడారు. కరవు కోరల్లో చిక్కుకున్న రైతులను, రైతు కూలీలను, ప్రజలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. తక్షణమే గ్రామాల్లో ప్రజలకు, జీవాలకు తాగునీటి అవసరాన్ని తీర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పంట నష్టంతో అల్లాడిపోతున్న రైతులకు ఊరట కలిగించేలా రైతు రుణ మాఫీ చేయాలని కోరారు. మిర్చి పంట ఎకరానికి రూ. లక్ష, పత్తికి రూ. 50వేలు, కంది పంటకు రూ. 25వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. పశువులకు మేత సరఫరా చేయాలన్నారు. జీవాలకు నీటి తొట్లను ఏర్పాటు చేయాలని, వాటికి అవసరమైన బోర్లను నిర్మించాలన్నారు. పశ్చిమ ప్రకాశంలో నెలకొన్న కరవు పరిస్థితులను అంచనా వేసేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాలుగా కరవు సహాయక చర్యలు చేపట్టాలని, రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కరవు పర్యటన ప్రతినిధి బృందంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.సోమయ్య, గుమ్మా బాలనాగయ్య, ఎపి రైతు సంఘం తర్లుపాడు మండల కార్యదర్శి యేర్వ పాపిరెడ్డి, ఎపి రైతు సంఘం పెద్దదోర్నాల మండల కార్యదర్శి దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి

ముండ్లమూరు: ముండ్లమూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ఏడుకొండలు, వెల్లంపల్లి ఆంజనేయులు, గంగినేని సత్యనారాయణ, గాలి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పోలవరం, శంకరాపురం, పూరిమెట్ల, మారెళ్ళ, జమ్మలమడక గ్రామాలలో పంట పొలాలను పరిశీలించారు. సెప్టెంబర్, అక్టోబర్ మాసాలలో కురవాల్సిన వర్షాలు కనీసంగా కూడా లేనందున వేసిన పంటలైన కంది, మినుము, మొక్కజొన్న, పొగాకు, మిర్చి లాంటి పంటలు వర్షాలు లేక ఎండిపోతున్నాయని చెప్పారు. వేలాది ఎకరాల్లో ఇప్పటికే వేయాల్సిన పొగాకు సీజన్ ప్రారంభమై నెల రోజులు గడిచినా వేసిన మొక్కలు వేసినట్లే చనిపోతుంటే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సన్నా చిన్నకారు రైతులు, దళితులు, బలహీన వర్గాల వారే ఎక్కువగా కౌలుకు తీసుకొని పంటలు వేశారని చెప్పారు. కూలీల ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు పేర్కొన్నారు. ప్రభుత్వం వరి పంట వేయవద్దని నిర్ణయించడంతో పశుగ్రాసం సమస్య తీవ్రంగా ముందుకు వచ్చిందన్నారు. ప్రభుత్వం తక్షణమే పూనుకొని ప్రశుగ్రాసాన్ని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సాగర్ ద్వారా రెండు టీఎంసీలు నీటిని విడుదల చేసి గుండ్లకమ్మకు చిలకలేరు, ఈదరవాగులను నింపాలన్నారు. సాగర్ నీరు రానందున జీవనది గుండ్లకమ్మ ఎండిపోయి భూగర్భ జలాలు అడుగంటాయని, అందువల్ల బోర్లు కూడా పనిచేయని పరిస్థితుల్లో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. తక్షణం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీను, అంజయ్య, డి.ఆంజనేయులు, టి.బాబు పాల్గొన్నారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

కలెక్టర్ దినేష్‌కుమార్



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-త్రిపురాంతకం

తాగు నీటికి ఇబ్బంది కలుగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం త్రిపురాంతకంలోని ఎంపిడివో కార్యాలయంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలోనే ప్రజల సమస్యలు పరిష్కరించడానికి మండల స్థాయిలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే జిల్లా స్థాయి అధికార యంత్రాంగం మొత్తం మండల స్థాయి కార్యక్రమానికి హాజరయినట్లు ఆయన తెలిపారు. ఈ స్పందన కార్యక్రమానికి సుమారు 220 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రధానంగా భూ సంబంధిత సమస్యలు ఎక్కువగా వచ్చాయన్నారు. అదే విధంగా అభివద్ధి అంశాలైన సి.సి. రోడ్లు, డ్రైనేజీ, త్రాగు నీటి సమస్యల గురించి ప్రజలు తమ దష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. 2020 నుంచి 2023 వరకు ట్యాంకర్ల ద్వారా త్రాగు నీటి సరఫరాకు సంబంధించిన బిల్లులు చెల్లింపు ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా ప్రకాశం జిల్లాకు సుమారు రూ.130 కోట్లు రావాల్సి వుండగా 15 రోజులలోపు ఈ నగదు వారి ఖాతాలలో జమ అవుతుందని చెప్పారు. తాగునీటి సమస్యపై అధికారులు ప్రత్యేక దష్టి పెట్టాలన్నారు. జలజీవన్ మిషన్లో భాగంగా కొత్త పంపిణీ పాయింట్లు, ట్రాన్స్ మిషన్ పాయింట్లు ఏర్పాటు చేస్తామన్నారు. తద్వారా నీటి వనరులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల నుండి తక్కువగా ఉన్న గ్రామాలకు సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. మంత్రి ఆదిమూలపు సురేష్ అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయారని, కానీ ఇక్కడ ఉన్న సమస్యలను తనకు తెలియజేశారన్నారు. కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సహేతుకంగా, సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ చెప్పారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపలేని పక్షంలో అందుకు కారణాలను కూడా అర్జీదారులకు వివరించాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీదారులలో సంతప్తి స్థాయి పెరిగేలా పిటిషన్లను పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధురి, జడ్పీ సి.ఈ.ఓ. జాలిరెడ్డి, డీపీవో నారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.